



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 244 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు ఆదివారం 11 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 244 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SUN 11 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur



# భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ

## అధికారంగా ప్రకటించిన భారత్

- భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం
- స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల నుంచి అమలు
- భూమి, గగనతలం, సముద్ర మార్గాల్లో కాల్పులు, సైనిక చర్యల నిలిపివేత
- ఇరు దేశాల డీజీఎంఓల మధ్య కుదిరిన అంగీకారం
- మే 12న మరోసారి చర్చలు జరిపే అవకాశం

**పెన్ పవర్ డెస్క్:**గత కొన్ని రోజులుగా తీవ్ర ఉద్రిక్తతలతో వేడెక్కిపోయిన వాతావరణం చల్లబడేలా అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అధికారికంగా ప్రకటించారు. ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి రానుండటం సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత వాతావరణానికి దోహదపడుతుందని భావిస్తున్నారు.
భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల నుంచి భూమి, గగనతలం మరియు సముద్ర మార్గాల్లో అన్ని రకాల కాల్పులు, సైనిక కార్యకలాపాలను నిలిపివేయాలని ఇరు దేశాలు అంగీకరించినట్లు విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ఈ మేరకు పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) ఈ మధ్యాహ్నం
డీజీఎంఓతో ఫోన్‌లో సంభాషించారని, ఈ సంభాషణలోనే ఇరుపక్షాలు ఈ నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు, అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన బృందం సుదీర్ఘ చర్చల అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య 'సంపూర్ణ మరియు తక్షణ కాల్పుల విరమణ'కు మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. ఈ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే న్యూఢిల్లీ నుంచి అధికారిక ప్రకటన వెలువడటం గమనార్హం. అటు, పాక్ నుంచి అందించిన సమాచారం ప్రకారం, ఈ కాల్పుల విరమణ ఒప్పందం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇరు దేశాల
సైనిక ఉన్నతాధికారులు మే 12వ తేదీన మరోసారి చర్చలు జరపనున్నారని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ఈ చర్చల్లో సరిహద్దుల్లో శాంతిభద్రతల పరిరక్షణ, భవిష్యత్ కార్యాచరణపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ కాల్పుల విరమణ నిర్ణయం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించి, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక ముందడుగుగా అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### ఉగ్రవాదులు ఒక్కడిని టచ్ చేసినా..
## ప్రతిసారీ యుద్ధమే చేస్తాం
### పాకిస్తాన్‌కు మోదీ వార్నింగ్



**పెన్ పవర్ డెస్క్:**పాకిస్తాన్‌కు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. భవిష్యత్తులో భారత్ కు వ్యతిరేకంగా జరిగే ఏ టెర్రరిస్టు అటాక్ అయినా యుద్ధంగానే భావిస్తాం.. భారత్ పౌరులను ఏ ఒక్కరిని టచ్ చేసినా.. ప్రతీసారీ యుద్ధమే చేస్తామని ప్రధాని మోదీ పాక్ కు హెచ్చరికలు జారీ చేశారు.

వివరాలు 2లో..

### "దేశమే ప్రథమం" నినాదంతో
## సమైక్యంగా ఉండాలి



- భారత్-పాక్ కాల్పుల విరమణపై సీఎం చంద్రబాబు ఏమన్నారంటే...!
- రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో సర్వమత సమ్మేళనం
- భారత్-పాక్ కాల్పుల విరమణను స్వాగతించిన సీఎం చంద్రబాబు
- ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు సంపూర్ణ మద్దతు
- దేశ సమగ్రత విషయంలో కేంద్రానికి అండగా ఉంటామని స్పష్టీకరణ

వివరాలు 2లో..

### మన ఎస్-400, బ్రహ్మోస్
## మిస్సైల్ స్థావరాలకు ఎలాంటి నష్టం కలగలేదు

- పాకిస్థాన్ తప్పుడు ప్రచారాన్ని బహిర్గతం చేసిన భారత విదేశాంగ శాఖ
- వైమానిక స్థావరాలు, ఆయుధాగారాలకు నష్టంపై పాక్ వాదనలు అసత్యం అని వెల్లడి
- మీడియాకు వివరాలు తెలిపిన కల్నల్ సోఫియా ఖురేషి



**పెన్ పవర్ డెస్క్:**భారత సైన్యానికి తీవ్ర నష్టం వాటిల్లిందంటూ పాకిస్థాన్ సాగిస్తున్న దుష్ప్రచారాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. తమ ఎస్-400, బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు ధ్వంసమయ్యాయని, పలు వైమానిక స్థావరాలు, ఆయుధాగారాలపై దాడులు జరిగాయని పాకిస్థాన్ చేస్తున్న వాదనలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేసింది. ఉగ్రవాద శిబిరాలపై భారత్ జరిపిన

వివరాలు 2లో..

### ఉగ్రవాదంపై భారత్
## వైఖరి మారదు

- ఉగ్రవాదంపై భారత్ దృఢమైన, రాజీలేని వైఖరి
- భవిష్యత్తులోనూ ఇదే వైఖరి కొనసాగింపు
- కాల్పుల విరమణ, సైనిక చర్యల నిలుపుదలపై భారత్-పాక్ మధ్య అవగాహన
- కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ప్రకటన



**పెన్ పవర్ డెస్క్:**ఉగ్రవాదం విషయంలో భారత్ ఎల్లప్పుడూ దృఢమైన, రాజీలేని వైఖరిని అవలంబిస్తోందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని దాని అన్ని రూపాల్లోనూ భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, భవిష్యత్తులో కూడా ఇదే విధానాన్ని కొనసాగి స్తుందని ఆయన తెలిపారు. మరో కీలక పరిణామంగా,

వివరాలు 2లో..

### ప్రమాదకరమైన స్థితిలో ఉన్నాం...
## భారత్ ముందు నిలవలేం
### పాక్ క్రికెట్ బోర్డు మాజీ ఛైర్మన్ ఆవేదన



- పాక్, ఆర్థికంగా, అంతర్జాతీయంగా బలహీనపడిందన్న నజామ్ సేథీ
- అమెరికా సహకరించడం లేదని వ్యాఖ్య
- ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్ లతో సంబంధాలు క్షీణించాయన్న సేథీ
- అరబ్ ప్రపంచం మొత్తం భారత్ కు మద్దతుగా ఉందని వ్యాఖ్య
- భారత్ కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందన్న పీసీబీ మాజీ ఛైర్మన్

వివరాలు 2లో..

### చల్లని కబురు చెప్పిన ఐఎండీ...
### ఈ ఏడాది ముందే నైరుతి రుతువపనాలు...
### మే 27 నాటికే కేరళ రాక



- సాధారణం కన్నా 5 రోజులు ముందుగా రుతుపవనాల ఆగమనం
- ఖరీఫ్ పంటల సాగుకు రైతులకు అనుకూలం
- భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడి
- ఈ ఏడాది దేశంలో సాధారణం కన్నా అధిక వర్షపాతం అంచనా

**పెన్ పవర్ డెస్క్:** దేశ ప్రజలు, ముఖ్యంగా రైతులు ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది కేరళ తీరాన్ని కా స్త ముందుగానే పలకరించ నున్నాయి. సాధార ణం గా జూన్ 1న ప్రవేశించే రుతుపవనాలు,

వివరాలు 2లో..

### నీ అబద్ధం తాత్కాలికం...
## మా నిజం శాశ్వతం

- జగన్ పాలనలో ప్రజలు గాలికొదిలేశారన్న లోకేశ్
- నా సొంత నిధులతో మంగళగిరికి సాయం చేశానని వెల్లడి
- సొంత డబ్బు కాబట్టే పసుపు రంగు మిషన్లు ఇచ్చానని వివరణ
- ప్రజాధనంతో పథకాలకు పార్టీ రంగులు వేయలేదని స్పష్టీకరణ

వివరాలు 2లో..



### అయ్యా... మీరు
## పాకిస్థాన్ కు వెళ్లిపోండి
### సీపీఐ నారాయణపై సోము వీర్రాజు ఫైర్

- పాకిస్థాన్ ప్రజలపై యుద్ధం వద్దన్న నారాయణ
- తీవ్రంగా స్పందించిన బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు
- నారాయణను సీపీఐ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్

వివరాలు 2లో..



### మాజీమంత్రి విడదల రజిని
## ప్రధాన అనుచరుడు శ్రీకాంత్ రెడ్డి అరెస్టు



**పెన్ పవర్ డెస్క్:**ఇప్పటికే వరుస కేసులను ఎదుర్కొం టున్న మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత విడదల రజనికి తాజాగా మరో షాక్ తగిలింది. ఆమె ప్రధాన అనుచరు డు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె కారు ఆపి, శ్రీకాంత్ రెడ్డిని అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి కారులో ఉన్న శ్రీకాంత్‌ను తీసుకెళ్లడానికి పోలీసులు యత్నించారు. దీంతో పోలీసులకు విడదల రజనికి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అసలు ఏ కేసులో అరెస్టు చేస్తున్నారో చెప్పాలని ఆమె పోలీసులను కోరారు. దాంతో మీ పైన కూడా కేసు పెడతానంటూ పోలీసు అధికారి ఆమెను హెచ్చరించిన వీడియో వైరల్

వివరాలు 2లో..

### అధికారికంగా బిచ్చగాళ్లయ్యారు...
## పాక్ పై ఒవైసీ ఘాటు వ్యాఖ్యలు

- పాకిస్థాన్ ఇప్పుడు అధికారికంగా బిచ్చగాడి దేశం: ఒవైసీ
- ఐఎంఎఫ్ ఒక బిలియన్ డాలర్ల రుణం ఇవ్వడాన్ని తప్పుబట్టిన ఒవైసీ
- పాకిస్థాన్‌ను అణు నిరాయుధీకరణ చేయాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి
- భారత్‌లో హిందూ-ముస్లింల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకే పాక్ యత్నం
- పార్టీ విభేదాలు పక్కనపెట్టి సైన్యానికి మద్దతు ఇవ్వాలని పిలుపు

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

### జగనూ.. కేసీఆర్ తో పోటీ పెట్టుకుంటే ఎలా? ఆయన బలం ఏంటి నీ బలగం ఎక్కడ?

వైఎస్ జగన్ రాజకీయాలను ఇంకా సీరియస్ గా తీసుకోవడం లేదు. పొరుగు రాష్ట్రానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో ఆయన పోటీ పడుతున్నారు. కేసీఆర్ కు కుమారుడు కేటీఆర్, కుమార్తె కవిత, అల్లుడు హరీశ్ రావులు ఉన్నారు. కానీ జగన్ కు దగ్గర వాళు ఎవరూ లేరు. ఎవరూ అధికార పార్టీపై విరుచుకుపడే అవకాశం కనిపించడం లేదు. బంధువులందరూ దాదాపుగా దూరమయ్యారు. అదే సమయంలో నేతలు కూడా వరస అరెస్ట్ లతో బయటకు రావడానికి కూడా భయపడిపోతున్నారు. ఈ సమయంలో జగన్ తప్ప మరొకరు ఎవరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడేందుకు అవకాశం లేదు. కానీ జగన్ నెలలో రెండు రోజులు ఏపీలో ఉంటే మిగిలిన రోజులు కర్ణాటకలో కాలం వెళ్లదీస్తున్నారు.

**కేసీఆర్ కు అండగా...**

కేసీఆర్ కు అంటే బలమైన నేతల మద్దతు ఉంది. ఆయన బయటకు వచ్చినా, ఫాం హౌస్ కు పరిమితమయినా పెద్దగా నష్టం వాటిల్లదు. ఎందుకంటే ప్రతి రోజూకేటీఆర్, హరీశ్ రావు, కవితలతో పాటు నేతలు కూడా బయటకు వచ్చి తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడుతున్నారు. అందువల్ల కేసీఆర్ ఫాం హౌస్ లో ఉన్నా, లేక బయటకు రాకపోయినా పెద్దగా రాజకీయంగా నష్టమేమీ ఉండదు. వారే పార్టీని ముందుండి నడిపిస్తున్నారు. కేసీఆర్ కేవలం డైరెక్షన్ ఇస్తే సరిపోతుంది. క్యాడర్ లో భరోసా నింపేందుకు వారు చాలు. అందుకే కేసీఆర్ దాదాపు రెండేళ్ల నుంచి బయటకు రాకుండా బిందాస్ గా ఉన్నప్పటికీ పార్టీని గాడితప్పనివ్వకుండా కంట్రోల్ చేయగలగుతున్నారు.

**అందరూ దూరం కావడంతో...**

కానీ జగన్ విషయంలో అది పూర్తిగా రివర్స్. తల్లి...చెల్లి దూరమయ్యారు. సతీమణి భారతి రాజకీయాలకు దూరంగా ఉంటారు. ఇక సన్నిహితులైన విజయసాయిరెడ్డి, బాలినేని శ్రీనివాసులు రెడ్డి లాంటి వాళ్లు పార్టీని వీడివెళ్లిపోయారు. ఇక లింగు లింగు మంటూమిగిలింది వైవీ సుబ్బారెడ్డి ఒక్కడే. ఇక పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో పాటు సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వాళ్లు కూడా బయటకు వచ్చి విమర్శలు చేసే పరిస్థితి కనిపించడం లేదు. వాళ్లే పీకల్లోతు కష్టాల్లో చిక్కుకున్నారు. వారి సమస్యలు వారికి ఉన్నాయి. ఈ నేపథ్యంలో పార్టీ క్యాడర్ కు భరోసా ఇచ్చేందుకు వచ్చే సాహసం ఎవరు చేయలేకపోతున్నారు. ఎక్కడకక్కడ నేతలు బయటకు రావాలన్నా కేసులు భయపెడుతున్నాయి.

**క్యాడర్ లో భరోసా నింపాలంటే...?**

ఈ నేపథ్యంలో జగన్ మాత్రమే బయటకు రావాల్సి ఉంది. జగన్ బయటకు వచ్చి క్యాడర్ తో మమేకం అయితే తప్ప పరిస్థితుల్లో మార్పు రాదని అంటున్నారు. అంతే తప్ప ఎప్పుడో వచ్చి తాను తిరిగి ఫ్యాన్ ను గిరాగిరా తిప్పేస్తానని భావిస్తుంటే అది అత్యాశే అవుతుంది. ఎందుకంటే అప్పటికే పార్టీ క్యాడర్ కకావికలం అయిపోతుంది. ఇప్పటికే చాలా నియోజకవర్గాల్లో కార్యకర్తలు నిరాసతతో ఉన్నారు. నిరాసక్తతతో తమ పని తాము చేసుకుని వెళు తున్నారు తప్ప పార్టీని గురించి పట్టించుకోవడం లేదు.తమకు కష్టమొచ్చినా ఆదుకుంటామని ధైర్యం చెప్పే నాధుడు లేకపోవడంతోనే క్యాడర్ లో ఒకరకమైన నిస్తేజం ఆవరించింది. మరి జగన్ ఇప్పటికైనా యాక్టివ్ అవుతారా? లేదా? అన్నది చూడాలి.

# అయ్యా... మీరు పాకిస్థాన్ కు వెళ్లిపోండి

**పెన్ పవర్ డెస్క్:**సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఇటీవల పాకిస్థాన్‌కు సంబంధించి చేసిన కొన్ని వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్రస్థాయిలో స్పందించారు, నారాయణపై ఘాటైన విమర్శలు గుప్పించారు.భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో, “మన యుద్ధం పాకిస్థాన్ ప్రజలతో కాదు, ఉగ్రవాదంతోనే” అని నారాయణ వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌పై భారత్ కాల్పులు జరిపి అక్కడి సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురిచేయరాదని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, పాకిస్థాన్‌కు చైనా మద్దతు ఇస్తోందన్నది కేవలం అపోహ మాత్రమేనని అన్నారు. నారాయణ చేసిన ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి ఘటనతో దేశం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయిందని, అలాంటి సమయంలో పాకిస్థాన్‌పై యుద్ధం చేయవద్దని నారాయణ చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ద“పాకిస్థాన్ ప్రజలపై నారాయణకు అంత ప్రేమ ఉంటే, ఆయన తన తట్టాబుట్టా సర్దుకుని పాకిస్థాన్‌కే వెళ్లిపోవడం మంచిది” అని ఘాటుగా వ్యాఖ్యానించారు. దేశానికి వ్యతిరేకంగా మాట్లాడిన నారాయణను సీపీఐ పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

## ఉగ్రవాదులు ఒక్కడిని టచ్ చేసినా.. ప్రతిసారీ యుద్ధమే చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

పాకిస్తాన్ రెండు రోజులుగా భారత్ లోని కీలక ప్రాంతాలు, నగరాలపై డ్రోన్, క్షిపణి దాడులకు ప్రయత్నించిన తర్వాత భారత విదేశాంగ శాఖ పాకిస్తాన్ కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. భారత్,పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీలోని ఆయన నివాసంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (%జణూ%) ,భారత సాయుధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా భవిష్యత్తులో జరిగే ఏ ఉగ్రవాద చర్యనైనా దేశానికి వ్యతిరేకంగా జరిగే యుద్ధ చర్యగా పరిగణించి తగిన విధంగా ప్రతిస్పందించాలని భారత్ నిర్ణయించిందని ప్రభుత్వ ఉన్నతాధికారులు తెలిపారు. భారతదేశం,పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.శనివారం(మే 10) ఉదయం భారత్, పాక్ ఉద్రిక్తతలకు సంబంధించిన అప్డేట్స్ ను భారత విదేశాంగ శాఖ, డిఫెన్స్ అధికారులు ప్రకటిచారు. పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది.. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే చర్యలు పూనుకుంటోంది.. ప్రతిస్పందనగా భారత్ ధీటైన జవాబు చెబుతోందని భారత్ విదేశాంగ కార్యదర్శి తెలిపారు. పాకిస్తాన్ సైన్యం పశ్చి సరిహద్దులపై నిరంతరం దాడి చేస్తోందని.. భారత్ సైన్యం సమర్ధవంతంగా దాడులను ఎదుర్కొందని కల్నల్ సోఫియా ఖురేషి మీడియాలో సమావేశంలో తెలిపారు. గురువారం రాత్రి భారత సైనిక స్థావరాలపై దాడి చేయడానికి పాకిస్తాన్ సైన్యం డ్రోన్లు, పెద్ద పెద్ద ఆయుధాలు, మందుగుండు సామగ్రి యుద్ధ జెట్లను ఉపయోగించిందని ఆమె చెప్పారు.

# మన ఎస్-400, బ్రహ్మోస్ మిస్సైల్ స్థావరాలకు ఎలాంటి నష్టం కలగలేదు

- మొదటి పేజీ తరువాయి

దాడుల అనంతరం ఇరు దేశాల మధ్య కాల్పులు, సైనిక చర్యలను నిలిపివేయాలని ఒప్పందం కుదిరిన నేపథ్యంలో పాకిస్థాన్ ఈ తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తోందని విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ, “పాకిస్థాన్ తమ జేఎఫ్-17 విమానాలతో మా ఎస్-400, బ్రహ్మోస్ క్షిపణి స్థావరాలను ధ్వంసం చేసినట్లు చెప్పుకోవడం పూర్తిగా అవాస్తవం. సిర్సా, జమ్మూ, పఠాన్‌కోట్, భటిండా, నలియా, భుజ్ వంటి మా వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయని వారు చేస్తున్న ప్రచారం కూడా కల్పితమే” అని తెలిపారు. చండీగఢ్, వ్యాస్‌లలోని భారత ఆయుధాగారాలు దెబ్బతిన్నాయన్న పాక్ వాదనలు కూడా పూర్తిగా అబద్ధమని ఆమె కొట్టిపారేశారు.అంతేకాకుండా, భారత సైన్యం మసీదులను ధ్వంసం చేసిందంటూ పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను కల్నల్ ఖురేషి తీవ్రంగా ఖండించారు. “భారత్ ఒక లౌకిక దేశమని, మా సైన్యం రాజ్యాంగ విలువలకు అద్దం పడుతుందని నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను” అని ఆమె అన్నారు.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ)కు చెందిన ఫ్యాక్ట్ చెక్ విభాగం కూడా భారత సాయుధ బలగాలపై పాకిస్థాన్ చేస్తున్న పలు వాదనలను ఇప్పటికే ఖండించింది.

# “దేశమే ప్రథమం” నినాదంతో సమైక్యంగా ఉండాలి

**పెన్ పవర్ డెస్క్:**భారతదేశం, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడం శుభపరిణామమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ‘దేశమే ప్రథమం’ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ దేశాన్ని కాపాడుకోవాలని, సమస్యలు ఎదురైనప్పుడు భారతీయులందరూ సంఘటితంగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన ఉద్ఘాటించారు. ప్రపంచ శాంతికి ఉగ్రవాదం పెను సవాలుగా మారిందని, ఇది దేశంలో అనిశ్చిత పరిస్థితులకు, ఆర్థిక ఇబ్బందులకు కారణమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో నేడు రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన సర్వమత ప్రార్థనా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలపై ప్రసంగించారు.శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు భారత్, పాకిస్థాన్ దేశాల ఆర్మీ ఉన్నతాధికారులు చర్చించుకుని కాల్పుల విరమణకు నిర్ణయం తీసుకోవడం ఒక సానుకూల పరిణామమని చంద్రబాబు అన్నారు. ఈ ప్రతిపాదన తొలుత పాకిస్థాన్ నుంచి రావడం, దానికి భారత్ అంగీకరించడం గమనార్హమన్నారు. “మన దేశానికి యుద్ధం చేయాలనే ఉద్దేశం లేదు. కానీ ఉగ్రవాదం, తీవ్రవాదంపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది,” అని ఆయన తెలిపారు. ఇరు దేశాల ప్రతినిధులు 12వ తేదీన పరిస్థితిని సమీక్షించుకుంటారని వెల్లడించారు. ఉద్రిక్తతల కారణంగా నష్టపోయిన వారందరికీ సంతాపం తెలుపుతూ ఒక తీర్మానం చేయాలని సూచించారు.

“దేశ సమగ్రత పరిరక్షణకు ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంపూర్ణంగా అండగా ఉంటారు” అని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు అందరూ మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఉగ్రవాదంపై మన దేశం చేస్తున్న పోరాటానికి అందరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. పహల్గామ్ ఘటన అనంతరం సరిహద్దుల్లో ఐదారు రోజులుగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో మన త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయని కొనియాడారు. ఈ పోరాటంలో కొందరు సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారని, వారిలో మన రాష్ట్రానికి చెందిన వీర సైనికుడు మురళీ నాయక్ కూడా ఉన్నారని గుర్తుచేశారు. 25 ఏళ్ల వయసులోనే దేశ రక్షణ కోసం, తన దేహంపై జాతీయ జెండా కప్పుకుని వీరమరణం పొందుతానని చెప్పి, పాకిస్థాన్‌తో జరిగిన పోరులో మురళీనాయక్ అసువులు బాశారని ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు.ఇతర దేశాలను దెబ్బతీయాలనే ఆలోచన భారతదేశానికి లేదని, అయితే మన సార్వభౌమత్వానికి భంగం వాటిల్లితే మాత్రం తీవ్రంగా ప్రతిఘటిస్తామని సీఎం స్పష్టం చేశారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే తీవ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని ఎన్నటికీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. దేశంలోని ప్రతి కులం, ప్రాంతం, మతం దేశం కోసం పనిచేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, విభిన్న సిద్ధాంతాలు ఉండవచ్చని, కానీ రాష్ట్ర, దేశ భవిష్యత్తు దృష్ట్యా ఎప్పుడూ వెనుకంజ వేయలేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మత విద్వేషాలకు తావులేదని, అందుకే అన్ని మతాల ప్రతినిధులతో కలిసి ఈ సమావేశం ఏర్పాటు చేశామని వివరించారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ, భారతదేశం చేస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. సరిహద్దు రాష్ట్రాల్లో ప్రజలు బాంబుల మోతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని, విద్యార్థులు స్వస్థలాలకు తిరిగి వచ్చారని గుర్తుచేశారు.

## చల్లని కబురు చెప్పిన ఐఎండీ... ఈ ఏడాది ముందే నైరుతి రుతువపనాలు... మే 27 నాటికే కేరళ రాక

- మొదటి పేజీ తరువాయి

ఈసారి మే 27వ తేదీనే కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శనివారం ఒక ప్రకటనలో తెలియజేసింది. ఇది సాధారణ తేదీ కన్నా ఐదు రోజులు ముందు కావడం గమనార్హం.రుతుపవనాల ముందస్తు ఆగమనం ఖరీఫ్ పంటల సాగు పనులను త్వరగా ప్రారంభించేందుకు రైతులకు ఎంతగానో ఉపకరిస్తుంది. ఈ అంచనాతో రైతులు వ్యవసాయ పనులకు సన్నద్ధం కావడానికి వీలు కలుగుతుంది. భారత ప్రధాన భూభాగంలోకి రుతుపవనాల ప్రవేశానికి కేరళ ఆరంభమే ఒక ముఖ్యమైన సూచికగా పరిగణిస్తారు. వేడి, పొడి వాతావరణం నుంచి వర్షాకాలంలోకి మారడాన్ని ఇది సూచిస్తుంది. పైగా భారత్ కు అత్యధిక వర్షతాపాన్ని అందించేంది నైరుతి రుతుపవనాలే.

“ఈ సంవత్సరం, నైరుతి రుతుపవనాలు మే 27న కేరళలో ప్రవేశించే అవకాశం ఉంది. మా నమూనా అంచనాలో అటూఇటూగా 4 రోజుల వ్యత్యాసం ఉండవచ్చు” అని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కేరళలో రుతుపవనాల ప్రవేశ తేదీని అంచనా వేయడానికి ఐఎండీ ఆరు రకాల సూచికలను ఉపయోగిస్తుంది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ 1న కేరళలో ప్రవేశించి, సుమారు ఏడు రోజుల ప్రామాణిక వ్యత్యాసంతో జూలై 8 నాటికి దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి.2005 నుంచి కేరళలో రుతుపవనాల ప్రవేశ తేదీపై ఐఎండీ కార్యాచరణ అంచనాలను జారీ చేస్తోంది. ఇందుకోసం దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యాధునిక స్టాటిస్టికల్ నమూనాను ఉపయోగిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ నమూనాలో అటూఇటూగా 4 రోజుల దోషానికి అవకాశం ఉంటుంది. గత 20 సంవత్సరాల (2005-2024) గణాంకాలను పరిశీలిస్తే, 2015 మినహా మిగిలిన అన్ని సంవత్సరాల్లోనూ ఐఎండీ అంచనాలు దాదాపుగా సరైనవేనని తేలింది. 2015లో మాత్రం అంచనా వేసిన తేదీ (మే 30) కన్నా వాస్తవ ప్రవేశం (జూన్ 5) నాలుగు రోజుల పరిమితిని దాటింది.

ఐఎండీ తన నమూనాలలో ఉపయోగించే ఆరు ప్రధాన సూచికలలో వాయువ్య భారతదేశంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు, దక్షిణ ద్వీపకల్పంలో రుతుపవనాలకు ముందు కురిసే వర్షపాతం, ఉపఉష్ణమండల వాయువ్య పసిఫిక్ మహాసముద్రంపై సగటు సముద్ర మట్ట పీడనం, దక్షిణ చైనా సముద్రంపై అవుట్‌గోయింగ్ లాంగ్‌వేవ్ రేడియేషన్ (%వాా=%), ఈశాన్య హిందూ మహాసముద్రంలో దిగువ ట్రోపోస్ఫిరిక్ జోనల్ గాలి, మరియు ఇండోనేషియా ప్రాంతంలో ఎగువ ట్రోపోస్ఫిరిక్ జోనల్ గాలి వంటివి ఉన్నాయి.కాగా, ఈ ఏడాది (జూన్-సెప్టెంబర్) వర్షాకాలంలో దేశవ్యాప్తంగా ‘సాధారణం కంటే ఎక్కువ’ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ గత నెలలోనే అంచనా వేసిన విషయం తెలిసిందే. ఇది రైతులకు మరింత ఊరటనిచ్చే అంశం.

# నీ అబద్ధం తాత్కాలికం... మా నిజం శాశ్వతం

**పెన్ పవర్ డెస్క్:**వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలను గాలికి వదిలేసి, ప్రజాధనాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా కూడా లేని సమయంలోనే, మంగళగిరి నియోజకవర్గ ప్రజల పట్ల తన బాధ్యతను గుర్తించి, వారి స్వయం ఉపాధికి చేయూతనందించేందుకు వ్యక్తిగత నిధులను వెచ్చించానని లోకేశ్ తెలిపారు. కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ అండగా నిలిచానని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తమపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ లోకేశ్ ఈ సందర్భంగా మండిపడ్డారు.“జగన్ గారూ మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను. కుల, మత అంతరాలు పాటించకుండా... తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాదిమందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చి, ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశాను. మంగళగిరి స్త్రీ శక్తి కేంద్రం 2022 జూన్20 ప్రారంభించాం. ఈ కేంద్రం ఇప్పటివరకూ 43 బ్యాచ్ లలో 2226 మంది శిక్షణ పూర్తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశాం.తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023 ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచ్ లలో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచ్ లలో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటివరకూ 3508 మందికి శిక్షణ పూర్తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశాం.

ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే... శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం” అంటూ లోకేశ్

## అధికారికంగా బిచ్చగాళ్లయ్యారు... పాక్ పై ఒవైసీ ఘాటు వ్యాఖ్యలు

**పెన్ పవర్ డెస్క్:**ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి, భారత్‌పై దాని దుందుడుకు చర్యల నేపథ్యంలో ఒవైసీ శనివారం ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, “పాకిస్థాన్ ఇప్పుడు అధికారికంగా ఒక బిచ్చగాడి దేశంగా మారింది” అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి పాకిస్థాన్ ఒక బిలియన్ డాలర్ల రుణం కోరడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.

“గత 75 ఏళ్లుగా ఏం చేశారు, ఈ దుస్థితికి రావడానికి కారణం ఎవరు? అయినా దురదృష్టవశాత్తూ ఐఎంఎఫ్ వారికి రుణం ఇస్తోంది. ఇది అంతర్జాతీయ ద్రవ్య నిధి కాదు, అంతర్జాతీయ మిలిటెంట్ ఫండ్” అని ఒవైసీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. “మన భూభాగం, మన సైనికులు, మన ప్రజలపై దాడులు జరుగుతున్నా అమెరికా, జర్మనీ, జపాన్ వంటి దేశాలు దీనికి ఎలా అంగీకరిస్తున్నాయి?” అని ఆయన ప్రశ్నించారు.

పాకిస్థాన్ అంతర్గత వైఫల్యాలను ఎత్తిచూపుతూ, “దేశాన్ని పాలించడం చేతకాదు, ఆర్థిక వ్యవస్థను నడపడం తెలియదు. ఇస్లాం గురించి మాట్లాడటం తప్ప వాళ్ల దగ్గర ఏమీ లేదు. భారత్‌లో హిందూ-ముస్లింల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికే ఈ వ్యూహాలు పన్నుతున్నారు” అని విమర్శించారు. శత్రువుల దాడులను మన సైనికులు ధైర్యంగా తిప్పికొడుతున్నారని ప్రశంసించిన ఒవైసీ, “శ్రీనగర్ వరకు డ్రోన్లు వస్తున్నాయి. మన సైనికులు ఎంత ధైర్యంతో వాటిని ఎదుర్కొంటున్నారో ఊహించలేం. సరిహద్దు ప్రజలు కూడా ధైర్యంగా నిలబడుతున్నారు” అని అన్నారు. ఈ సమయంలో రాజకీయ పార్టీలు విభేదాలు పక్కనపెట్టి దేశం కోసం ఏకం కావాలని పిలుపునిచ్చారు. పాకిస్థాన్ అణు సామర్థ్యం ప్రపంచానికి ప్రమాదకరమని, దాన్ని నిరాయుధీకరించాలని ప్రపంచ దేశాలను కోరారు. “ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలపై దాడి చేసేంత నీచస్థాయికి దిగజారారు. చిన్న చిన్న విభేదాలను పక్కనపెట్టి ధైర్యంగా, ఐక్యంగా స్పందించాలి. వారి పతనం ఎంతో దూరంలో లేదు” అని ఒవైసీ పేర్కొన్నారు. దేశ సైన్యానికి అండగా నిలవాలని జాతీయ పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉగ్రవాదంపై భారత్ వైఖరి మారదు

- మొదటి పేజీ తరువాయి

కాల్పుల విరమణతో పాటు సరిహద్దుల్లో సైనిక చర్యలను నిలిపివేసేందుకు భారత్, పాకిస్థాన్ మధ్య ఒక అవగాహన కుదిరిందని మంత్రి జైశంకర్ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించే దిశగా ఈ ఒప్పందం దోహదపడుతుందని భావిస్తున్నారు. ఈ మేరకు రెండు దేశాలు పరస్పరం అంగీకారానికి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన ద్వారా సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం నెలకొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రమాదకరమైన స్థితిలో ఉన్నాం... భారత్ ముందు నిలవలేం

**పెన్ పవర్ డెస్క్:**భారత్ తో పోలిస్తే పాకిస్థాన్ ఆర్థికంగా, అంతర్జాతీయంగా అత్యంత బలహీన స్థితిలో ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ ముందు నిలబడలేని దుస్థితి నెలకొందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మాజీ ఛైర్మన్ నజామ్ సేథి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి, ఆపరేషన్ సిందూర్, ఆ తర్వాత మే 9వ తేదీ రాత్రి పాకిస్థాన్ వైపు నుంచి పలు భారత నగరాలపై దాడికి జరిగిన యత్నం, దానిని భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టడం వంటి ఘటనలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో, పాకిస్థాన్‌కు చెందిన ఓ టెలివిజన్ ఛానల్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్న నజామ్ సేథి, పాకిస్థాన్ ప్రస్తుత దుస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

“మన దేశం చాలా బలహీనంగా తయారైంది. మనం ప్రస్తుతం ప్రమాదకరమైన దశలో ఉన్నాం. మన అంతర్గత పరిస్థితులు కూడా దారుణంగా ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. అమెరికా కూడా మనకు అండగా నిలబడేందుకు నిరాకరిస్తోంది. ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్‌లతో మన సంబంధాలు దెబ్బతిన్నాయి” అని నజామ్ సేథి విశ్లేషించారు.

కార్యక్రమంలో యాంకర్ జోక్యం చేసుకుంటూ, భారత్ లో కూడా అంతర్గత సమస్యలు ఉన్నాయని, బంగ్లాదేశ్‌తో ఆ దేశ సంబంధాలు కూడా దెబ్బతిన్నాయని ప్రస్తావించారు. అయితే, నజామ్ సేథి ఈ వాదనను పూర్తిగా తోసిపుచ్చారు. “భారత్‌తో పోలిస్తే బంగ్లాదేశ్ చాలా చిన్న దేశం. అంతర్జాతీయంగా భారతదేశానికి ఇప్పటికీ మంచి గుర్తింపు ఉంది. కానీ దురదృష్టవశాత్తు మనకు ఆ పరిస్థితి లేదు. ప్రస్తుత తరుణంలో విదేశీ పెట్టుబడులన్నీ భారత్ కే వెళుతున్నాయి. అరబ్ ప్రపంచం మొత్తం భారత్‌కే మద్దతుగా నిలుస్తోంది. సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాలు భారత్‌తో బిలియన్ డాలర్ల కొద్దీ పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. భారతదేశం ఏమాత్రం ఒంటరి కాదు, కానీ పాకిస్థాన్ మాత్రం ఒంటరైపోయింది” అని సేథి అన్నారు.

## మాజీమంత్రి విడదల రజిని ప్రధాన అనుచరుడు శ్రీకాంత్ రెడ్డి అరెస్టు

- మొదటి పేజీ తరువాయి

అవుతోంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఇక, ఇప్పటికే విడదల రజనిపై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. వైసీపీ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న సమయంలో స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేశారని ఆమెపై అభియోగాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే విడదల రజనిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఆమె మరిది గోపీని గత నెలలో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు.

# జిల్లా కలెక్టర్ తమీం అన్సారియాను కలసిన కరీముల్లా బేగ్

**పొదిలి, పెన్ పవర్, మే 10**

జిల్లా కలెక్టర్ తమీం అన్సా రియా ను హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్ కలిశారు శుక్రవారం సాయంత్రం ఒంగోలులోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ తమీం అన్సారియా ను మర్యాదపూర్వకంగా ఆయన కలుసుకున్నారు ఈ సందర్భంగా తమ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సమాజాభివృద్ధి కోసం నిర్వర్తిస్తున్న సేవా కార్యక్రమాల గురించి కరీముల్లా బేగ్ కలెక్టర్ కు విన్నవించుకున్నారు అలాగే త్వరలో జరగనున్న తమ స్వచ్ఛంద సేవా సంస్థ ఎనిమిదవ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన కలెక్టర్ తమిళ్ అన్సారియా ను అభ్యర్థించారు అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించడమే గాక, స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సమాజాభివృద్ధి కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కరీముల్లా బేగ్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు కరీముల్లా బేగ్ లాంటి వ్యక్తుల్ని అందరూ ఆదర్శంగా తీసుకుని, సమాజాభివృద్ధి కోసం పాటుపడితే బాగుంటుంద నే అభిప్రాయాన్ని కలెక్టర్ వ్యక్తం చేశారు కలెక్టర్ తమిళం అన్సారియాను కలసిన వారిలో కరీముల్లా బేగ్ తో పాటు యుటిఎఫ్ నాయకులు అబ్దుల్ హై, శ్రీనివాసరావు తదితరులు కూడా ఉన్నారు.



# పెన్ పవర్ ప్రకాశం

## కొమరోలు లోని ఇస్లాంపేటలో

# సీసీ కెమెరా పునరుద్ధరణ

### పెన్ పవర్ వార్త కథనానికి స్పందన

**సీసీ కెమెరా పునరుద్ధరణతో హర్షం వ్యక్తం చేస్తూ ఎస్సై నాగరాజుకు ధన్యవాదాలు తెలుపుతున్న ఇస్లాంపేట ప్రజలు**





**కొమరోలు పెన్ పవర్ మే 10**

కొమరోలు లోని ఇస్లాంపేటలో సీసీ కెమెరాను పునరుద్ధరించడం పట్ల ఇస్లాంపేట వాసులు హర్షం వ్యక్తం సీసీ కెమెరా పునరుద్ధరణకు చర్యలు తీసుకున్న కొమరోలు ఎస్ఐ నాగరాజుకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. గత ఏడాది కొమరోలు ఎస్సైగా పనిచేసిన వెంకటేశ్వర్లు నాయక్ దాతల సహకారంతో కొమరోలు పట్టణంలో 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఇస్లాంపేటలోని జామియా మసీదు సమీపంలోని నాలుగు రోడ్ల కూడలిలో విద్యుత్ స్తంభానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దీనితో నాలుగు రోడ్ల కూడలి పక్కన గల ఇస్త్రీ బంకు వద్ద ఏర్పాటుచేసిన అరుగుపై రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి వరకు కూర్చుంటున్న ఆకతాయిల అల్లరి చేష్టలకు ,చెడు వ్యసనాలకు గురవుతున్నారు. దీనితో ఆ పరిసర ప్రాంత ప్రజలు కూడా ఇబ్బందులకు గురవుతూ ఆందోళన వ్యక్తం చేసేవారు .ఆ విషయాన్ని గమనించిన అప్పటి ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ అనేకమార్లు వారిని హెచ్చరించినప్పటికీ ఆకతాయిల ప్రవర్తనలు మార్పు రాలేదు .అందువల్ల ఇస్లాంపేటలోని జామియా మసీదు సమీపంలోని నాలుగు రోడ్ల కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అప్పటినుంచి ఆకతాయిలు ఆ ప్రాంతంలో సంచరించడం ఒకచోట కూర్చోవటం అల్లరి చేయడం లాంటి ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడం లాంటి చర్యలకు ఫుల్ స్టాప్ పడింది. అయితే రెండు మాసాల క్రితం జామియా మసీదు సమీపంలోని విద్యుత్తు లైను మరమ్మతులు చేస్తున్న సమయంలో చెట్టుకొమ్మ విరిగి లైన్ పైపటంతో సీసీ కెమెరా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం విరిగిపడింది .దీనితో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన కేబుల్ కూడా దెబ్బ తిన్నది .దీనితో సీసీ కెమెరా పనిచేయడం నిలిచిపోయింది .సమాచారం అందుకున్న కొమరోలు పోలీసులు సీసీ కెమెరాను విరిగిపడిన స్థంభం నుంచి తొలగించి పోలీస్ స్టేషన్లో భద్రపరిచారు. అనంతరం విద్యుత్ శాఖ సిబ్బంది కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. విద్యుత్ స్తంభ విరిగిపడడంతో సీసీ కెమెరా పనిచేయకపోవటాన్ని, సీసీ కెమెరా లేకపోవడంతో ఇస్లాంపేట వాసులు చెందుతున్న ఆందోళన వివరిస్తూ పెన్ పవర్ దిన పత్రికలో వార్త కథనం వెలువడింది . పెన్ పవర్ వార్తా కథనానికి స్పందించిన కొమరోలు పోలీస్ స్టేషన్ లో ప్రస్తుతం ఎస్ఐ గా పని చేస్తున్న జక్కుల నాగరాజు గిద్దలూరు నుంచి టెక్నీషియన్ పిలిపించి ఇస్లాంపేటలో గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాతో పాటు పట్టణంలో మరమ్మత్తులకు గురైన మిగిలిన 15 సీసీ కెమెరాల పునరుద్ధరనకు చర్యలు తీసుకున్నారు . ఇస్లాంపేటలో సీసీ కెమెరా పునరుద్ధరణతో ఆగతాయిలా ఆగడాలకు మళ్లీ చెక్ పడింది. దీనితో ఇస్లాంపేట ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కొమరోలు ఎస్సై నాగరాజులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

## కష్టించి పనిచేసే ప్రతి ఒక్కరికి అధినేత ప్రాధాన్యతనిస్తారు

**బుర్రా మధుసూదన్ యాదవ్**



**కందుకూరు పెన్ పవర్, మే 10**

వైస్సార్సీపీ రాష్ట్ర మునిసిపల్ వింగ్ జాయింట్ సెక్రటరీగా దాసరి మాల్యాద్రి నియామకం పార్టీకి శుభ పరిణామం అని మాజీ శాసనసభ్యులు కందుకూరు వైస్సార్సీపీ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. కష్టించి పని చేసే ప్రతి ఒక్కరిని పార్టీ అధినేత జగన్ గుండెల్లో పెట్టి చూసుకుంటారని అన్నారు. దేశం కోసం అమరుడైన మురళి నాయక్ పట్ల జగన్ బాధ్యతగా వ్యవహరించిన తీరు నిదర్శనం అని అన్నారు. భారత్-పాకిస్తాన్ యుద్ధంలో అమరుడైన మురళీనాయక్ త్యాగాన్ని స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నట్టు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ తెలియజేశారు. పార్టీ స్థానిక పామూరురోడ్ లోని కార్యాలయంకు విచ్చేసిన బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ యుద్ధంలో మురళీ నాయక్ చూపించిన తెగువ, ఆయన త్యాగం దేశంలోని ప్రతి పౌరునికీ స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈనెల 13న వైయస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలం కల్లి తండాకు వెళ్లి మురళీ నాయక్ కుటుంబాన్ని పరామర్శించనున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ వింగ్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన దాసరి మాల్యాద్రిని దృశ్యాలువతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా సెక్రెటరీ చీమల వెంకటరాజా, జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా రమణయ్య, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, ఐటీ వింగ్ అధ్యక్షులు అమరనాథరెడ్డి, నాయకులు అప్పనబోయిన రాజేష్, తలపనేని గోపి, యడ్ల మాధవరెడ్డి, షేక్ రహీమ్, వెంకట్రావు,కాపులూరి మధు, తదితరులు పాల్గొన్నారు.

# నేర నిరూపణలో ఆధారాల సేకరణ ముఖ్యం

**- నేరస్తులకు శిక్ష పడే విధంగా ప్రతి పోలీస్ అధికారి నైపుణ్యం పెంపొందించుకోవాలి**

**- ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్**

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 10**

ప్రతి పోలీసు స్టేషన్లులో నమోదవుతున్న కేసుల్లో నిందితులకు శిక్షలు పడాలంటే దర్యాప్తు అధికారులు నేర స్థలం నుండి శాస్త్రీయ పద్ధతిలో ఆధారాలను సేకరించడం, వాటిని పరీక్షల కొరకు ఫోరెన్సిక్ ల్యాబ్ లకు పంపడం చాలా ముఖ్యమని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ అన్నారు. జిల్లాలో పని చేస్తున్న దర్యాప్తు అధికారులకు ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై ప్రముఖ నిపుణులచే ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి దర్యాప్తు అధికారి మంచి నైపుణ్యం కలిగి ఉండాలని రాష్ట్ర డి.జి.పి హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాల మేరకు ఫోరెన్సిక్ పై ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి రోజు స్టేషన్ల లో నమోదవుతున్న క్రిమినల్ కేసుల్లో పోలీస్ అధికారికి ఏదో ఒక రూపంలో సవాలు ఎదురవుతూనే ఉంటుందని అన్నారు. నేరం జరిగే తీరు ఆధారంగా కొన్ని క్లిష్ణతరమైనదిగా, మరికొన్ని సులభతరంగా ఛేదించే విధంగా ఉంటాయని, కానీ ఒక నేరం జరిగిన తీరును బట్టి ఏ విధంగా జరిగింది, దానిని ఎవరు చేశారు, నేరానికి దారి తీసిన అంశాలు మొదలైనవి తెలుసుకునేందుకు ప్రతి పోలీసు అధికారి సంపూర్ణ నిష్ణాతుడు కావాలని, నేర స్థలం నుండి ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించడం, వాటిని ప్యాకింగు చేయడం, పరీక్షల కొరకు సకాలంలో ఫోరెన్సిక్ ల్యాబ్ లకు పంపడం చాలా ముఖ్యమైన విషయమన్నారు. నేరం చేసిన నిందితులు ఎట్టి పరిస్థితుల్లో శిక్ష నుండి తప్పించుకోకూడదని, నేరం చేసిన వారికి చట్ట ప్రకారం తప్పకుండా శిక్ష పడాలి అంటే నేరస్థుడు నేర స్థలంలో వదిలిన భౌతిక సాక్షాధారాలను సేకరించే సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో సాక్ష్యాలను సేకరించే విధానం వంటి అంశాలపై ప్రతి అధికారి మంచి నైపుణ్యం కలిగి ఉండాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నేర్చుకున్న ప్రతి అంశం దర్యాప్తు వేగవంతంగా పూర్తి అవ్వడానికి, నేరస్థులకు త్వరితగతిన శిక్షపడేలా చేయడానికి, సహాయపడుతుందని ఎస్పీ తెలిపారు. నేర స్థలంలో డి.ఎన్.ఏ.,రక్త నమూనాలు, మానవ అవయవాలు, వెంట్రుకలు,నార్కోటిక్స్,మత్తు పధార్థాలు, వివిధ రకాల విషాలు, సైబర్ నేరాలలో పాటించవలసిన అంశాలు, ఆడియో, వీడియో, వివిధ పత్రాలు,భౌతిక సాక్ష్యాధారాలును ఏవిధంగా సేకరించాలి, ప్యాకింగ్, నిల్వ, భద్రపరచడం,లెటర్ ప్రిపేర్, ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి నివేదికను పొందే విధానం పాటించవలసిన మెలకువలు గురించి తెలిపారు. సేకరించిన సాక్షాధారాలను ఏ విధంగా భద్రపరచాలి, భద్రపరిచిన వాటిని ఫారెన్సీక్ ల్యాబ్ లకు పంపే సమయంలో ఎలా ప్యాకింగ్ చేయాలి. ఆ ఆధారాల ద్వారా ఎలాంటి సమాచారం కోరుకుంటున్నమో ఎలా తెలియజేయాలి వంటి అంశాలను గూర్చి విపులంగా వివరించారు. సాక్షాల సేకరణలో చేయకూడని పొరపాట్లు గురించి విపులంగా విశదీకరించారు. నిపుణులు తెలియజేసిన అంశాలకు గురించి, పోలీస్ అధికారులు వారికున్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, నాగరాజు, సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్బీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బీ సీఐ దేవ ప్రభాకర్, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, మంగళగిరి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నిపుణులు పి.కల్పన, కె.రవికుమార్, కె.శిరీష, పి.కల్పన సీఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.












## ఘనంగా అమ్మకు వందనం కార్యక్రమం





**పుల్లల చెరువు పెన్ పవర్ మే 10**

పుల్లల చెరువు మండలం ముటుకుల, మానేపల్లీ గ్రామల అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి కార్యకర్తలు అమ్మకు వందనం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.మండలంలోని అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో మాతృ దినోత్సవాన్ని నిర్వహించారు.అంగన్వాడి కేంద్రాలలో ఉన్న బాలికలు, వారి తల్లుతో మదర్స్ డేను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు తల్లుల కాళ్ళు కడిగి పాదాబి వందనం చేసి తల్లుల నుండి ఆశీర్వాదం తీసుకున్నారు.తమ పిల్లలతో వేడుకుల్లో పాల్గొన్న తల్లులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు సుజాత,సుబ్బారత్నం మాట్లాడుతూ ఈ సృష్టిలో అమ్మ ప్రేమను వెల కట్టలేమని,మాతృత్వం గొప్ప వరం అని తల్లి ప్రేమకు ఏది సాటి రాదని వారు అన్నారు.తల్లులు తమ పిల్లల కోసం జీవితాంతం త్యాగం చేస్తారని, శ్రమిస్తారన్నారు.అమ్మకు ప్రేమతో కార్యక్రమంలో తల్లి, పిల్లలకు మధ్య పోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం తల్లులతో అంగనవాడి కేంద్రాల పరిసరాల్లో మొక్కలు నాటించారు.కార్యక్రమంలోద అంగనవాడి కార్యకర్తలు,తల్లులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ – ముఫ్త్ బిజిలీ యోజనతో ప్రతి ఇంటికి వెలుగులు : శాసనసభ్యులు ఉగ్ర

**– ప్రత్యేక రాయితీతో సోలార్ రూఫ్ టాప్‌లకు ప్రోత్సాహం**



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, మే 10**

పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంలో సోలార్ ద్వారా వెలుగులు అందించాలన్నదే లక్ష్యం అని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. అమరావతి గ్రౌండ్స్‌లో శ్రీరామ ఎంటర్ ప్రైజస్ సంస్థ సోలార్ రూఫ్ టాప్ ప్రచార వాల్ పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రేరణతో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో పాటు తన వ్యక్తిగత నిధుల నుండి రూ. 20 వేలు అదనంగా రాయితీగా అందించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్‌లను ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీరామ ఎంటర్ ప్రైజస్ సంస్థ యజమాని పాపిరెడ్డి రామాంజనేయ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ మే 10**

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి శనివారం నాడు జరిగిన పలు వివాహాల్లో పాల్గొని వధు, వరులకు ఆశీర్వదించారు. గిద్దలూరు పట్టణం, కొంగలవీడు రోడ్డులో ఉలాపు కృష్ణయ్య కుమారుడు చంద్రశేఖర్ లక్ష్మిరమ్య లకు జరిగిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాలఈశ్వరయ్య, ఉలాపు బాలచెన్నయ్య, బొజ్జా రంగనాథ్, అబ్బు ఓబయ్య, కడియం శేషగిరి, పసుపులేటి శ్రీనివాసులు, గులాం గోవింద్, టీడీపీ నాయకులు పాల్గోన్నారు జొన్నలగడ్డ వారి వివాహా కార్యక్రమంలో గిద్దలూరు పట్టణం, శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో పట్టణానికి చెందిన జొన్నలగడ్డ వెంకట సుబ్బారావు కుమారుడు వెంకట సంపత్ కుమార్ , సాయిగణిత వివాహా రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. గిద్దలూరు మండలం, దొడ్డంపల్లె గ్రామంలో పల్లా సుధాకర్ రెడ్డి కుమారుని వివాహా కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



### ప్రజలకు, పార్టీకి ఎనలేని సేవలు అందించిన

# మహోన్నత వ్యక్తి కామ్రేడ్ పురుషోత్తం





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, మే 10**

స్థానిక దర్శి చెంచయ్య భవన్ లో శనివారం ఎస్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు, సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎనుబరి పురుషోత్తం 35వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ఎరువారిపల్లి గ్రామంలో పుట్టి ఉన్నత చదువులు చదివి కమ్యూనిజం సిద్ధాంతాలపై అభిమానంతో కమ్యూనిస్ట్ పార్టీలో చేరి ప్రజలకు, పార్టీకి ఎనలేని సేవలు అందించిన వ్యక్తి కామ్రేడ్ పురుషోత్తం అని అన్నారు. గుజ్జుల యల్లమందరెడ్డి, కాకుమాను వెంకటేశ్వర్లు ఇలా ఎందరో కమ్యూనిస్టులతో కలిసి ఆయన పని చేయటం వారి అందరి కృషి ఫలితంగా కనిగిరి ప్రాంతంలో ఎర్రజెండా రెపరెపలాడిన విధానం ఆనాడు కమ్యూనిస్టుల ఐక్యతకు మార్గదర్శకంగా నిలిచారన్నారు. కమ్యూనిజం అనేది గొప్ప విలువలతో కూడుకున్నదని వారిని ఆదర్శంగా తీసుకుని నేడు యువ నాయకులు కమ్యూనిజం సిద్ధాంతాలను, భావాలను పునికి పుచ్చుకొని సమసమాజ శ్రేయస్సు కొరకు కృషి చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాసీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా సిపిఐ తరపున పోరాడి వారి పక్షాన నిలిచిన వారిలో కామ్రేడ్ పురుషోత్తం ముఖ్య పాత్ర పోషించారు అన్నారు. ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులుగా, సిపిఐ సీనియర్ నాయకులుగా పార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని నేడు మనం ముందుకు పోవాల్సిన అవసరం ఉందని పార్టీని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి నేడు యువ నాయకులు కృషి చేయాలన్నారు. ఆనాడు లెనిన్ ఒక సందర్భంలో పార్టీని ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ అన్ని విధాలా ముందుకు సాగాలంటే పార్టీలోని అంతర్గత శత్రువును బహిర్గతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. లెనిన్ చెప్పిన మాటలు మనందరం ఒక్కసారి అర్థం చేసుకుంటే మనలోని అపోహలను అపార్థాలను ఎప్పుడైతే మనం వదిలేస్తామో అప్పుడు పార్టీ, పార్టీ సిద్ధాంతాల కొరకు మనందరం ఐక్యంగా పోరాడే అవకాశం ఏర్పడుతుందన్నారు. సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు మాట్లాడుతూ ఎరువారిపల్లి లో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుగా పురుషోత్తం వద్దకు వచ్చి చెప్పుకునేవారని అన్నారు. ఆయన వెంటనే స్పందించి వారికి అన్ని విధాలుగా అండగా నిలిచేవారని కమ్యూనిస్టు పార్టీకి ఎంతో ఎనలేని సేవలు చేసి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని నేడు యువ నాయకులు ముందుకు సాగాలన్నారు. మండల కార్యదర్శి జిపి రామారావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ముందుగా కామ్రేడ్ ఎనుబరి పురుషోత్తం చిత్రపటానికి సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ యాసిన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతల ప్రభాకర్, మౌలాలి, డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, సిపిఐ నాయకులు గులాం, మీరావలి, రైతు సంఘం నాయకులు, మహిళా సమాఖ్య నాయకులు, ఏఐటీయూసీ నాయకులు ఖాసింపీరా, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, జిల్లా నాయకులు, మాచపల్లి పూర్ణచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# కమ్ముకొస్తున్న యుద్ధమేఘాలు.. పాకిస్తాన్ ఉక్కిరి బిక్కిరి..

### జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూపరెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ మే 10**

పహల్గాం దాడికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత సైన్యం పాక్ ఉగ్రవాదుల స్థావరాలపై మెరుపుదాడి చేసి వందమందికి పైగా ఉగ్రవాదులను అంతం మొందించిన నేపథ్యంలో భారత సైనికుల ధైర్య సాహసాలు ప్రపంచానికి తెలియజేసే సందర్భం ఒకవైపు. కాబోయే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ,146 కోట్ల జనాభా, ఉరకలెత్తే యువశక్తి, బంగారం లాంటి భవిష్యత్తు ఇది మన భారత స్థితి.. తిండి గింజలకే కరువు, రోజు గడపాలంటే అప్పు చేయాల్సిందే, అభివృద్ధిలో అట్టడుగు స్థానం ఇది పాకిస్తాన్ పరిస్థితి.ఏమి ఆశించి పాకిస్తాన్ యుద్ధానికి సిద్ధమంటుంది. యుద్ధమేఘాలు కమ్ముకొస్తున్నాయి తస్మాత్ జాగ్రత్త అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి పేర్కొన్నారు. శనివారం జనవిజ్ఞాన వేదిక లో ఆయన మాట్లాడుతూ సాధారణంగా యుద్ధాన్ని ఎవరూ కోరుకోరు. కానీ ప్రత్యర్థి మూర్ఖంగా వ్యవహరిస్తున్నప్పుడు వారికి కచ్చితంగా సరైన సమాధానం చెప్పాల్సిందే.పాకిస్తాన్ తన విధానాల వల్ల తన దేశ ప్రజలకు తీవ్ర నష్టం కలిగించడమే గాకుండా, పొరుగు దేశాలకు కూడా తీవ్ర ఇబ్బందులను సృష్టిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు మన దేశం సహనంగానే ఉందని. ఒక వైపు మనం శాంతి మంత్రం జపిస్తుంటే, పాక్ మాత్రం ఇంకా మూస పద్దతిలోనే పోతుందన్నారు. ఉగ్రవాదుల్ని పెంచి పోషిస్తుందని. ఇటీవల జరిగిన ఉగ్ర దాడిలో పలువురు అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, మతం వేరు. మతోన్మాదం వేరు. ఎవరికి నచ్చిన మతాన్ని వారు తీసుకోవచ్చు. అయితే ఎవరిపైనా కూడా తమ అభిప్రాయాలను బలవంతంగా రుద్ద కూడదన్నారు. ఎవరిపైనా దాడి చేయకూడదు.వీటి వల్ల సమాజంలో శాంతి భద్రతలు లేకుండా పోతాయని పేర్కొన్నారు. పాకిస్తాన్ తో ఘర్షణ మనకు కొత్త కాదు. 1965,1971లలో పూర్తి స్థాయిలో యుద్ధం జరగగా, 1948,1998లలో పాక్షిక యుద్ధం జరిగిందన్నారు. యుద్ధం అన్నప్పుడు సాధారణంగా సైనికుల త్యాగాలు గుర్తుకు వస్తాయని. దేశ భక్తి అంశం కూడా ప్రధానంగా చర్చకు వస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో పాకిస్తాన్ కు మనం గట్టిగా బుద్ధి చెప్పాల్సిందే నని. మన సైనికులకు నైతిక మద్దతు కూడా ఇవ్వాలన్నారు. అందరూ దేశం కోసం ఐక్యంగా నిలబడాలని. ఇదే స్ఫూర్తిని తర్వాత కూడా కొనసాగించాలన్నారు.దేశంతో పాటు దేశ ప్రజలను కూడా మరింతగా ప్రేమించాలనితెలిపారు.

ఇప్పటికైనా పాకిస్తాన్ బుద్ధి తెచ్చుకోవాలి.వాస్తవానికి పాక్ అంత బలమైన దేశం కాదు. తమ వ్యాపార అవసరాల కోసం కొన్ని సార్లు అమెరికా, మరికొన్ని సార్లు చైనా పాక్ ను పావుగా వాడుకుంటున్నాయన్నారు.ఆ విషయం పాక్ కు కూడా బాగా తెలుసన్నారు. సాధారణంగా యుద్ధం వచ్చినప్పుడు మనలో భావోద్వేగాలు కూడా ఎక్కువగా ఉంటాయని. ప్రస్తుతం ప్రపంచాన్ని రెండు సమస్యలు బాగా పట్టి పీడిస్తున్నాయి. ఒకటి మతోన్మాదం కూడిన ఉగ్ర వాదం. రెండు రోజురోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యం. ఇవి రెండూ ఏ ఒక్క ప్రాంతానికో లేదా ఏ ఒక్క వర్గానికో పరిమితం కాదన్నారు. వీటి వల్ల భూమి తన ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ తోజరుగుతున్న ఘర్షణ పాక్షిక యుద్ధమా, పూర్తి స్థాయి యుద్ధమా అనేది కొద్ది రోజుల తర్వాత మాత్రమే తెలుస్తుందని. ఇప్పటి వరకు ఐ. పి. ఎల్ మ్యాచుల ద్వారా వినోదం పొందాం. కొంతమంది ఈ మ్యాచులలో పందాలు కట్టి, డబ్బులు కూడా పోగొట్టుకున్నారని. ఇప్పుడు యుద్ధం రావడం వల్ల దేశ సరిహద్దులలో సైనికుల వీరత్వం గురించి తెలుసుకునేఅవకాశం వచ్చిందన్నారు. యుద్ధంలో సైనికులే త్యాగాలు చేస్తారు. ప్రాణాలు కోల్పోతారు. గాయాలు పాలౌతారు. కాబట్టి వారికి నైతిక మద్ధతు ఇద్దాం. అదే విధంగా పాలక వర్గాల వారు కూడా ఉగ్ర వాద నిర్మూలనకు ఓ శాశ్వత విధానాన్ని తీసుకొని వస్తారని ఆశిద్దాం.అన్నారు.

# జవాన్ మురళి నాయక్‌కి నివాళ్ళు



**పుల్లల చెరువు పెన్ పవర్ మే 10**

భారత వీర జవాన్ మురళి నాయక్ దేశానికి చేసిన సేవలు మరువలేని వని పలువురు కొనియాడారు.మండల కేంద్రమైన పుల్లల చెరువులో సిపిఐ నాయకులు గురునాథం ఆర్మీ జవాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ జవాన్ పసుపులేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని కల్లి తండా కు చెందిన మురళి నాయక్ భారత్ పాకిస్థాన్ కు జరిగిన యుద్ధంలో ప్రాణాలొడ్డాడని వారన్నారు.దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు.భారత దేశం జిందాబాద్,జోహార్ అమరవీరులకు నినాదాలు మిన్నుముట్టాయి.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాములు,కొర్లకుంట జానకి రఘు, పయ్యావుల ప్రసాద్,ఉప్పల హనుమంతరావు, కే ఇదమ్మ, చిర్లంచర్ల సుబ్బారావు, గోపవరపు బాల రామాంజనేయులు, కాయకోకుల ఎల్లయ్య, కొత్త వెంకటేశ్వర్లు, బలిగొడుగు కృష్ణమూర్తి, మేడికొండ లక్ష్మణ, గ్రామస్థులు జై జవాన్ అంటూ నివాళులర్పించారు.

## బండారు వారి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 10**

చంద్రశేఖరపురం పట్టణంలోని బండారు చిన్న లక్ష్మయ్య కుమార్తె వివాహ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షులు తోడేటి గోపి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి , వెంకట రామయ్య , ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లారీ బోల్తా ఘటనలో... ముగ్గురి మృతి...

**– ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 10**

తిమ్మరాజుపాలెం సమీపంలో లారీ బోల్తా ఘటనలో ముగ్గురు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నూతలపాడు కు చెందిన తమ్మలూరి సురేంద్రబాబు, మార్టూరు కు చెందిన పాలపర్తి శీను, తాళ్లూరి ప్రభుదాసుల మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. లారీ బోల్తా ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఒకే కుటుంబానికి చెందిన సమీప బంధువులు మృతి చెందడం ఆ కుటుంబాలకు తీరని లోటు అన్నారు. లారీ బోల్తా ఘటన చాలా బాధాకరమన్నారు. తెలుగుదేశం పార్టీకి ఆ కుటుంబాలు అనాదిగా విధేయులుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ కుటుంబాలకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆ కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ముందస్తు మదర్స్ డే వేడుకలు నిర్వహణ.

## మదర్స్ డే ప్రాముఖ్యత వివరించిన సూపర్వైజర్ కామేశ్వరి.





**గుడ్లూరు, పెన్ పవర్, మే 10:**

ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని గుడ్లూరు-2 మరియు తెట్టు సెక్టార్లలోని అన్నీ అంగన్వాడీ కేంద్రాలలో తల్లికి వందనం కార్యక్రమం సీడీపీఓ తానికొండ శారద ఆదేశాల మేరకు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లుల పట్ల బిడ్డలు ఎలా ప్రవర్తించాలి వారిని ఎలా గౌరవించాలి, తల్లిదండ్రులను ఏ విధంగా సంరక్షించుకోవాలి అనేదాని గురించి సూపర్వైజర్ కె.కామేశ్వరి వివరించారు. తల్లికి వందనం కార్యక్రమమును ఉద్దేశించి సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ చిన్నప్పటి నుండి తల్లిదండ్రులను ఎలా గౌరవించాలి అనేది తల్లిదండ్రులు నేర్పించాలని వారి పట్ల గౌరవ మర్యాదలతో, ఇరుగుపొరుగు వారితో, ఆడపిల్లలతో ఎలా ప్రవర్తించాలి, సమాజంలో ఎలా ఉండాలి అనే వాటి గురించి వివరించారు. అలాగే అన్ని అంగన్వాడీ సెంటర్లలో కూడా మదర్స్ డే సందర్భంగా ముందస్తు మదర్స్ డే వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మహిళల పట్ల జరుగుతున్న అత్యాచారాలను, మహిళలపై జరుగుతున్న దాడుల గురించి వచ్చిన తల్లులకు, పిల్లలకు వివరించి మహిళలు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి మగ పిల్లలతో ఎలా ప్రవర్తించాలి అనే విషయాలను క్షుణ్ణంగా సూపర్వైజర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కామేశ్వరితో పాటు 41 సెంటర్ల అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 10**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఒంగోలు పట్టణ శాఖ ఎన్నికలు శనివారం ఒంగోలులోని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం భవనం నందు ఎలక్షన్ ఆఫీసర్ సయ్యద్ మసూద్ అలీ, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగాయి. సభ్యులందరూ కలిసి నగర కమిటీని ఏకగ్రవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షులు మోటా శ్రీనివాస్ రావు, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ట్రెజరర్ ఏసు రత్నం, సహాధ్యక్షులు డివి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు అనుపమ,శ్రీనివాసులు,నివేదిత, ప్రసన్నకుమారి,సుమతి మల్లేశ్వరరావు, అహ్మద్ బాషా, జాయింట్ సెక్రెటరీలు సుజాత, అనూష, వంశీకృష్ణ, సులేమాన్, దినకర్, ఏమర్సన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నున్నా విజయలక్ష్మి. కార్యక్రమ తదనంతరం ప్రకాశం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి , వరకుమార్ లు ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీలో భాగస్వామ్య పక్షాన ఎస్టియు జిల్లా అధ్యక్షులు మల్లికార్జున రావు, తెలుగు నాడు కార్యదర్శి ఆంజనేయులు, ఏపీ టాసా స్టేట్ సెక్రటరీ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

# సి యస్ పురంలో ఘనముగా వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి దద్దాల పుట్టినరోజు వేడుకలు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 10**

చంద్రశేఖరపురం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో చంద్రశేఖరపురం మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పాలుగుళ్ల మల్లికార్జున్ రెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి నియోజకవర్గ వైయస్సార్ సిపి ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పుట్టినరోజు వేడుకలను ప్రకాశం జిల్లా వైయస్సార్ సిపి టియుసి అధ్యక్షులు మితికల గురవయ్య, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, మన్నేపల్లి వెంకట రవి, ఎంపీటీసీ మన్నేపల్లి సుబ్బమ్మ పెద్దన్న, పులి మాలాద్రి, డాక్టర్ షేక్ గౌస్, బత్తుల దేవరాజు,తోట రవి, జోసఫ్, బండి పద్మనాభం, బోయిన కొండయ్య, సంగిశెట్టి వాసు, మన్నేపల్లి శీను, అన్నెబోయిన గురవరాజా మరియు మండల వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండి వైఎస్ఆర్సిపి బలోపేతానికి మరియు ప్రజలకు మరింత సేవలందించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# 12వ తేదీ జరగవలసిన మీకోసం కార్యక్రమం 13వ తేదీకి మార్పు

**12వ తేదీ సోమవారం ఒంగోలులో జరగనున్న జిల్లా స్థాయి రివ్యూ సమావేశానికి హాజరుకానున్న తాసిల్దారులు.**

**మీకోసం కార్యక్రమం నిర్వహణలో జరిగిన మార్పును వినియోగదారులు గమనించాలి.**

**కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి.**



**కొమరోలు పెన్ పవర్ మే 10**

కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో ఈనెల 12వ తేదీ సోమవారం జరగవలసిన మీకోసం ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక కార్యక్రమం 13వ తేదీ మంగళవారానికి మార్పు చేసినట్లుగా కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి తెలిపారు.ప్రతి సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆ కార్యక్రమానికి ప్రజలు తమ ఎదుర్కొంటున్న సమస్యలపై అర్జీలు సమర్పిస్తున్నారు వాటిని పరిశీలించి అర్జీల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.అయితే ఈ నెల 12వ తేదీ సోమవారం ఒంగోలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారని, ఆ సమావేశానికి జిల్లాలోని తాసిల్దార్ లందరూ హాజరు కావలసి ఉన్నదని తాసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు.అందువల్ల కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో ఈ నెల 12వ తేదీ నిర్వహించవలసిన మీకోసం ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని 13వ తేదీ మంగళవారానికి మార్పు చేసినట్లుగా ఆమె తెలిపారు.కావున మండలంలోని ప్రజలు ఈ మార్పును గమనించి, 13వ తేదీ మంగళవారం నిర్వహించనున్న మీకోసం ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికకు అర్జీలు సమర్పించవలసిందిగా ఆమె కోరారు.

# ఘనంగా పాలేటి ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు






**పామూరు,పెన్ పవర్, మే10**

వైఎస్సార్సీపి మండల కార్యదర్శి పాలేటి ప్రేమ్ కుమార్ 43వ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాలేటి ప్రేమ్ కుమార్ జన్మదిన సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శనివారం వైసిపి నాయకులతో కలిసి కేక్ కటింగ్ ప్రేమ్ కుమార్ కు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి మండల కార్యదర్శి పాలేటి ప్రేమ్ కుమార్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు కోరారు.

# దద్దాలకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన బద్దెల బ్రదర్స్



**పీసీపల్లి పెన్ పవర్ మే 10**

కనిగిరి వైసీపీ పార్టీ ఇంచార్జీ దద్దాల నారాయణ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు శనివారం కనిగిరి వైకాపా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ యువ నాయకులు బద్దెల బ్రదర్ లక్ష్మణ్ రెడ్డి, గోపాల్ రెడ్డి ఆయన్ని కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

# ఘనముగా కనిగిరి వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ జన్మదిన వేడుకలు

**కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ముత్యాల నారాయణ రెడ్డి**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 10**

కనిగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ జన్మదిన వేడుకలను బెంగళూరులో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ సీపీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఇంచార్జి దద్దాలకు ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి ను కలిసిన విజయ్



**పామూరు, పెన్ పవర్,మే10.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి ను తాడేపల్లి లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం లో విజయ్ మొబైల్స్ అధినేత విజయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి ఆమె చిత్రపటాన్ని అందచేశారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ లోన్లు గురించి చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర లో ఎస్సీ కార్పొరేషన్ వెనుకబడిన కుటుంబాలకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆమె హామీ ఇచ్చారని విజయ్ అన్నారు.

# శివం ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**- ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు**





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 10**

శివం పౌండేషన్ గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రతిరోజు అనాథలకు పేదలకు ఒంగోలు నగరంలో శివం సంచార వాహనం ద్వారా అన్నం పెట్టి కడుపు నింపుతుందని వారికి దాతలు ఆర్థికంగా అండగా ఉండాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు కోరారు. ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయం నందు ఐనేని శ్రీరాములు మాస్టర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన కుమారుడు ఐవి సుబ్బారావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పలువురు జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. ఐనేని శ్రీరాములు మాస్టర్ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని 300 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు మారేళ్ళ సుబ్బారావు, శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి జర్నలిస్టులు దాసరి కనకారావు, అలుగుల సురేష్, కాంతారావు, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్ని శ్రీరాములు మాస్టర్ కి ఘనంగా నివాళులర్పించారు.

# నేడే శాఖ గ్రంథాలయంలో మాతృ దినోత్సవం

టెన్త్ , ఇంటర్లో ప్రతిభ చాటిన పిల్లలకు సన్మానం





**గిద్దలూరు పెన్ పవర్ మే 10**

గిద్దలూరులోని శాఖ గ్రంథాలయంలో ఆదివారము నాడు మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు.. ఆదివారం ఉదయం 9:00గంటల నుంచి ఈకార్యక్రమాం ప్రారంభించనున్నట్లు గ్రంథ పాలకులు ప్రసన్న కుమారి తెలిపారు ఈ మాతృ దినోత్సవం సందర్భగా పదవ తరగతి , ఇంటర్ పరిక్షల్లో ఉత్తమఫలితాలూ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపుతూ ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని.గ్రంథ పాలకు రాలు ప్రసన్న కుమారి కోరారు.

# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న కదిరి పార్థసారథి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 10**

ఒంగోలు పట్టణానికి లింగిశెట్టి శ్రీనివాస రావు గారి కుమార్తె పావని,వెంకట సాయి నిశ్చయ తాంబూలం వేడుక శనివారం ఒంగోలులోని హోటల్ మౌర్య గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వేడుకలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ %ఇ% కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్నం తిరుపతయ్య,నిమ్మల శ్రీనివాసులు,తోట రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దద్దాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చెనికల శ్రీను



**పామూరు, పెన్ పవర్,మే10.**

వైఎస్ఆర్సిపి కనిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ 44వ జన్మదిన వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. మాజీ సింగల్ విందు అధ్యక్షుడు మరియు వైయస్ఆర్సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు చెలికల శ్రీనివాసులు కనిగిరి లని దద్దల క్యాంపు కార్యాలయంలో దద్దాలకు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని చెలికల శ్రీనివాసులు అన్నారు.

# వీర జవాన్ మురళి నాయక్‌కు ఘన నివాళి

భారత్- పాకిస్తాన్ యుద్ధంలో వీర మరణం పొందిన భరతమాత ముద్దుబిడ్డ మురళి నాయక్.

అనంతపురం జిల్లా కల్లి తాండ కు చెందిన మురళి నాయక్.

మురళి నాయక్ వీరమరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులర్పిస్తున్న మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సైనికులు, మాజీ సైనికులు, ప్రజలు.









**కొమరోలు పెన్ పవర్ మే 10**

భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో వీర మరణం పొందిన మురళి నాయక్ కు, కొమరోలు మండలంలోని సైనికులు మాజీ సైనికులు అధికారులు ప్రజా ప్రతినిధులు అన్ని వర్గాల ప్రజలు మురళి నాయక్ దేశానికి చేసిన సేవలను కీర్తిస్తూ, కులమతాలకు అతీతంగా నివాళులర్పించారు. అనంతపురం జిల్లాలోని కల్లి తండా కు చెందిన మురళి నాయక్(25) భారత సైన్యంలో జవానుగా పనిచేస్తున్నాడు. ఇటీవల సెలవు వచ్చిన మురళి నాయక్ ను సైనిక అధికారులు అత్యవసరంగా తిరిగి రావాలని సమాచారం అందించారు. దీనితో మురళి నాయక్ సెలవును అర్ధాంతరంగా ముగించుకొని తిరిగి విధులలో చేరేందుకు వెళ్ళాడు .అయితే భారత్ ,పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో మురళి నాయక్ పాల్గొన్నారు. పాకిస్తాన్ సైనికులు భారత పై చేసిన కాల్పులలో మురళి నాయక్ తీవ్రంగా గాయపడి మృతి చెందారు. సమాచారాన్ని సైనిక అధికారులు మురళి నాయక్ తల్లిదండ్రులకు తెలియజేశారు. దీనితో ఏకైక కుమారుడిని కోల్పోయిన మురళి నాయక్ తల్లిదండ్రులు ,బంధుమిత్రులు, గ్రామస్తులు శోకసముద్రంలో మునిగిపోయారు. మురళి నాయక్ వీర మరణం పొందిన





సమాచారం మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం అయింది .ఆ సమాచారం తెలుసుకున్న కొమరోలు మండలంలోని సైనికులు, మాజీ సైనికులు ,అధికారులు, ప్రజా ప్రతినిధులు ,కులమతాలకు అతీతంగా ప్రజలు తీవ్ర ఆవేదనకు, దిగ్భ్రాంతికి గురయ్యారు .ఆ మేరకు మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబం దుఃఖ సముద్రం నుంచి త్వరగా కోలుకోవాలని కోరుతూ మురళి నాయక్ కు ఘన నివాళి అర్పించారు. మురళి నాయక్ భరతమాత ముద్దుబిడ్డ అని, భారతదేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన వీర సైనికుడని, మురళి నాయక్ వీరమరణంతో భరతమాత ఒక ముద్దుబిడ్డను కోల్పోయిందని వారు పేర్కొంటూ ఘన నివాళులు అర్పించారు. మరణం అనేది ప్రతి ఒక్కరిని వెంటాడుతూ ఉంటుందని ,అయితే భారతదేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ జీవితం ధన్యమైందని అంటూ ,మురళి నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ,ఆయన కుటుంబం ఈ దుఃఖ సముద్రం నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ భగవంతుని ప్రార్థిస్తున్నట్లుగా వారు పేర్కొన్నారు.

# నేర నియంత్రణ లక్ష్యంగా ఆకస్మిక తనిఖీలు

– ప్రత్యేక పోలీసు బలగాలు, డాగ్ స్క్వాడ్ లతో విస్తృతంగా తనిఖీలు









**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 10**

జిల్లాలో నేరాలు నియంత్రణ, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు మరియు అసాంఘిక శక్తుల కదలికలను నిరోధించే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఫోరెన్సిక్ శిక్షణ అనంతరం ఒంగోలు పట్టణం నందు మొత్తం 50 ప్రదేశాలలో పోలీసు అధికారులు, సిబ్బందితో కలసి డాగ్ స్క్వాడ్ బృందాలు విస్తృతమైన తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లలో, రహదారులపై వాహనాలు, శివారు ప్రాంతాలలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను విచారించారు. ఈ తనిఖీలో రికార్డులు సరిగా లేని పలు మోటార్ సైకిల్, ఇతర వాహనాలను స్వాధీనం చేసుకున్న వాటిని సంబంధిత పోలీసు స్టేషన్లకు తరలించారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన యెడల చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదన్నారు. ప్రజల భద్రత, నేర నియంత్రణ దృష్ట్యా ఈ తనిఖీలు నిర్వహించామని, చట్ట వ్యతిరేక పనులకు, దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తుల సంచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100/112 తెలియజేయాలని అక్కడి ప్రజలను కోరారు.ఈ తనిఖీలో డిఎస్పీలు రాయపాటి. శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, నాగరాజు, సాయి ఈశ్వర్ యశ్వంత్, సీఐలు నాగరాజు,శ్రీనివాసరావు,అజయ్ కుమార్, సుబ్బారావు, బీమా నాయక్, అస్సన్, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు, జగదీష్, పాండురంగారావు, మల్లికార్జున, రామకోటయ్య, సురేష్, ప్రభాకర్, రామారావు, సోమశేఖర్, శ్రీనివాసరావు, సమ్మిముల్లా, హాజరత్తయ్య, ఖాజావలి, సుబ్బారావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు గుడ్లూరులో డా బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

విచ్చేయునున్న పలువురు ప్రముఖులు

**గుడ్లూరు, పెన్ పవర్, మే 10:**

మండల కేంద్రమైన గుడ్లూరులో రాజ్యాంగ నిర్మాత డా: బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖాముత్యులు డా. డోలా శ్రీబాల వీరాయనేయస్వామి చేతుల మీదుగా ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆవిష్కరింపబడునని అంబేద్కర్ నగర్ కాలనీవాసులు, గ్రామపెద్దలు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్.సీ కార్పోరిషన్ ఛైర్మన్ డా:పెదవుడి విజయ్ కుమార్ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యమండలి ఛైర్మన్ డా.. దగ్గుమాటి శ్రీహరిరావు విచ్చేయునున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. కావున ఈ కార్యక్రమమును అందరూ విచ్చేసి జయప్రదం చేయాలని అంబేద్కర్ నగర్ వాసులు మరియు గ్రామ పెద్దలు తెలియజేశారు.

# వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**కొనకనమిట్ల పెన్ పవర్ మే 10**

కొనకనమిట్ల మండలం గార్లదిన్నె పంచాయితీ పరిధిలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలంలోని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా పోలేరమ్మ పొంగళ్ళు

**చీరాల,పెన్ పవర్,మే 10**

చీరాల మండలం దేవాంగపురిలోని విద్యానగర్, అయోధ్య నగర్ , శివాలయం ప్రాంతం వారు శనివారం పోలేరమ్మ పొంగళ్ళు ఘనంగా నిర్వహించారు. విద్యానగర్లోని జానా నాగరాజు, విజయలక్ష్మి దంపతుల ఇంటి వద్ద నుండి సద్ది నైవేద్య కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం వడపప్పు, పానకంకార్యక్రమాలు, ప్రభ ఊరేగింపు కార్యక్రమాలు సందడిగా కొనసాగాయి. తప్పెట్లతో, బాణసంచా కాలుస్తూ పోలేరమ్మ గుడి వద్దకు వేలాది మంది భక్తులు చేరి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఇటు పక్కగ్రామాలను కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# అంబేద్కర్ ఆశయాలను కొంసాగించటమే

# నిజమైన నివాళి

- తహసీల్దార్ ప్రభాకర్ రావు
- అందరిని అలోచింపజేసిన అంబేద్కర్ జీవిత చిత్రం
- అంబేద్కర్ కొందరివాడు కాదు..అందరివాడు
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్యే
- అకట్టుకున్న అంబేద్కర్ జీవిత చిత్రం ప్రదర్శన
- సంగం శరణం గచ్చామి నాటకంతో కెవిపిఎస్ జ్ఞాన యుద్ధం





**చీరాల,పెన్ పవర్,మే 10**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల ఇతర తరం యువత స్ఫూర్తిగా తీసుకొని కొంసాగించటమే నిజమైన నివాళులు అర్పించడమని ఆయన అన్ని సామాజిక తరగతుల వారికి చెందిన వారిని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకర్ రావు అన్నారు. శనివారం రాత్రి పట్టణం లోని స్థానిక అంబేద్కర్ భవనంలో కెవి పి ఎస్ ఆధ్వర్యంలో సామాజిక చైతన్య సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ 'బుద్ధం శరణం గచ్చామి' నాటకం ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం కెవిపిఎస్ రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శి టి కృష్ణమోహన్ మాట్లాడుతూ భారతరత్న నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బీమ్ రావ్ అంబేద్కర్ ఆలోచనలు ప్రపంచ దేశాలు అనుకరిస్తుంటే దేశంలో బిజెపి ప్రభుత్వం తీవ్రంగా అవమానిస్తోందని రాజ్యాంగ హక్కులును కాలరాస్తుంది అని అన్నారు.కేంద్రం లో మూడోసారి అధికారం చేపట్టిన బిజెపి రాజ్యాంగం మార్చే దిశగా అడుగులు వేస్తున్న దశలో రాజ్యాంగం కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పించడానికి అంబేద్కర్ నాటక ప్రదర్శన రాష్ట్రవ్యాప్తంగా కెవిపిఎస్ జ్ఞాన యుద్ధం చేపట్టినట్లు పేర్కొన్నారు.ఏప్రిల్ 22న కర్నూల్ జిల్లాలో ప్రారంభించిన నాటకం 755 ప్రదర్శనగా చీరాలలో ప్రదర్శన చేపట్టినట్లు తెలిపారు.దేవేంద్ర రచనలో తూము శివప్రసాద్ దర్శకత్వంలో చేపట్టిన ప్రదర్శనలు ఈ నెల 17న విజయవాడలో ముగుస్తుందన్నారు. సమాజమే తన కుటుంబంగా భావించి కన్నబిడ్డ చావు ను కూడా వెలివాడల బతుకు భద్రత కోసం త్యాగించి, మనవాద పై పోరాటం నిర్వహించి, భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనేకమందికి ఆదర్శవంతంగా ఉన్నారు అన్నారు.అలాంటి మహనీయులు అంబేద్కర్ పై కేంద్ర ప్రభుత్వం విషం జిమ్ముతున్న నేపథ్యంలో అయన త్యాగాలను ప్రజలకు తెలియజేయడం కోసం ఈ నాటకం ప్రదర్శన ఏర్పాటు చేసాం అన్నారు. కావున అంబేద్కర్ కొందరు వాడు కాదు అందరివాడే అన్న సత్యాన్ని ప్రజా ముంగిట ఉంచేందుకు ఇలాంటి కార్యక్రమాలను కెవి పి ఎస్ ఏర్పాటు చేసింది అన్నారు. అంబేద్కర్ జయంతి అంటే కేకులు కట్ చేయటం, మతాబులు పేల్చడం డీజే పాటలు మధ్య నృత్యాలు చేయటం కాదని ఏడాదికి రెండుసార్లు జయంతి వర్ధంతిలను మాత్రమే జరిపేవి అన్ని సామాజిక ఉద్యమాన్ని వెనక్కి పట్టించేవే అని అందుకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను చదివితే సరిపోదు ఆచరణీలో నిలబెట్టాలి అన్నారు.ఈ నేపథ్యంలో అంబేద్కర్ జీవిత చిత్రం సంఘం శరణం గచ్చామి ప్రదర్శన ద్వారా డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ జీవితంలోని ముఖ్య ఘట్టాలు, ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ కళాకారులు ప్రదర్శించిన సంఘం శరణం గచ్చామి చీరాల ప్రాంత ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. అంబేద్కర్ యొక్క విద్యార్థి జీవితం,ఆయన ఎదుర్కొన్న సామాజిక వివక్ష, ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆయన పడిన తపన, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన కీలకమైన కృషిని కళాకారులు తమ ప్రదర్శనలో భావోద్వేగంగా చూపించారు. సమానత్వం కోసం ఆయన చేసిన ఉద్యమాలు ప్రేక్షకులను కదిలించాయి. అంబేద్కర్ చూపిన బాటలో నడవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.నేటి సమాజంలోనూ అంబేద్కర్ ఆశయాలు ఎంతైనా అవసరమని యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ ప్రదర్శనలో పాల్గొన్న కళాకారుల ప్రతిభని వారి హావభావాలకు ప్రేక్షకులు చప్పట్లతో తమ అభినందనలు తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తినిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎల్ జయ రాజు,జిల్లా నాయకులు కె శరత్, కెవిపిఎస్ చీరాల పట్టణ ఉపాధ్యక్షులు యన్ బాబురావు, కౌలు రైతు సంఘం నాయకులు పి కొండయ్య, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చేగుడి సురేష్, బ్యాంకు ఉద్యోగ నాయకులు ఎన్ సురేష్, చేనేత నాయకులు మాచర్ల మోహన్ రావు, ప్రజా సంఘాల నాయకులు ఎన్ మోహన్ కుమార్ ధర్మ, ఊటుకూరు వెంకటేశ్వర్లు, రాయుడు రవి కుమార్, నూక తోటి బాబురావు, మెప్మా సి ఎంఎం దొక్కా చిన్న కొండయ్య,పలువురు పాల్గొన్నారు.

**– కెవిపిఎస్ జ్ఞాన యుద్ధం : కెవిపిఎస్ రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శి టి కృష్ణమోహన్ ...**బీ ప్రజాస్వామ్యమే కనుక ఫెయిల్ అయితే, రాజ్యం మతం రంగు పులుముకుని, మెజారిటీ పేరుతో మభ్యపెట్టి ప్రజలపై దారుణ బారాలు, దాడులు పెట్రేగిపోయి, ప్రజలు కునారిల్లుతాయని కెవిపిఎస్ రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శి టి కృష్ణమోహన్ అన్నారు. అలాంటి సందర్భంలో కమ్యూనిజం మాత్రమే దానికి పరిష్కారం అని అంబేద్కర్ బ్రిటిష్ జర్నలిస్టు చేసిన ఇంటర్వ్యూలో వివరించారు.ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే కులం, మతం, భాష, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ, ప్రజల బతికే హక్కు కు సైతం భంగం కలిగిస్తూ రాజ్యాంగ మౌలిక స్వరూపానికే భంగం కలిగించే ప్రయత్నం ముమ్మరంగా కనిపిస్తోంది.ఈ తరుణంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుకన్న కులనిర్మూలన లక్ష్యాన్ని భుజానేసుకున్న కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం అంబేద్కర్ జీవితాన్ని మరొక్కసారి ప్రజల ముందు ఉంచాలనే తలంపుతో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి సహకారంతో ఆధునిక హంగులతో కూడిన సంఘం శరణం గచ్చామి అనే అంబేద్కర్ కళారూపాన్ని (డ్రామా) జయంతుల జాతర అనంతరం అంబేద్కర్ జ్ఞానాన్ని, ఆచరణను రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజులపాటు ప్రచారం చేసే ప్రయత్నం చేస్తు ప్రజలకు ప్రస్తుత పరిస్థితులపై అవగాహన కల్పించేలా అంబేద్కర్ జీవిత చిత్రంతో జ్ఞాన యుద్ధాన్ని కెవిపిఎస్ తలపెట్టింది.

**– అంబేద్కర్ జీవితం.. పెన్సిల్ లెడ్ పై చిత్రీకరణ..**

చీరాల ప్రాంతానికి చెందిన విద్యార్థి మహతి డాక్టర్ అంబేద్కర్ జీవితాన్ని పెన్సిల్ లెడ్పై లిఖించిన సూక్ష్మ రూపకాన్ని నిర్వాహకులు ఆవిష్కరణ గావించి. అభినందనలు తెలిపారు. ప్రపంచంలో మొదటిసారి చేసిన ఆమె ప్రయత్నాన్ని పలువురు అభినందించారు. ఆమె రాసిన జీవిత చరిత్ర చదివి ఆమె ప్రతిభ పట్ల అభినందించారు.

## ఉగ్రవాదంపై పోరాటంలో విజయం కోసం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

### మోదీకి మద్దతుగా బీజేపీ నాయకులు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 10**

ఎడ్లపాడు: ప్రధాని నరేంద్ర మోదీకి దేశ ప్రజలంతా మద్దతుగా ఉన్నామని మండలంలోని పలు దేవాలయాల్లో శనివారం ఉగ్రవాదులపై పోరాటంలో దేశ రక్షణ కోసం మోదీ చేస్తున్న యజ్ఞానికి పోరాడుతున్న భారత సైనికులకు దేవుని ఆశీస్సులు కలగాలని బీజేపీ మండల నేతలు, నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపాడు బీజేపీ మండల అధ్యక్షుడు తులాబందుల సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేగేసిన అంజిరాజు, మండల ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకటేశ్వరరాజు, రావూరి సుబ్బారావు, అయిలవరపు రామారావు, బందెల శ్రీనివాసరావు, భీమరాజు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 12 న పెద్ద రథం తిరునాళ్ల....

### తిరుణాల జయప్రదం చేయాలని కోరుతున్న జనసేన నాయకులు మండలనేని చరణ్ తేజ

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 10:**

చిలకలూరిపేట : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పెద్ద రథం తిరుణాల పల్నాడు జిల్లాలోనీ చిలకలూరిపేటకు ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉంది. ఇక్కడ కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ప్రతి సంవత్సరం స్వామివారికి జరిగే తిరుణాల ఎంతో వైభవంగా జరుగుతుంది. తేదీ 12/05/2025 సోమవారం సాయంత్రం 5:30 నిబబలకు జరిగే పెద్ద రథం తిరుణాల మరింత ప్రత్యేకమైనది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి తిరుణాల ఒక గొప్ప ఆధ్యాత్మిక వేడుక. ఈ తిరుణాలకు మతాలకతీతంగా చుట్టుపక్కల గ్రామాల నుండి కాకుండా, రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు తరలివస్తారు. స్వామివారిని దర్శించుకోవడం, రథం లాగడంలో పాల్గొనడం ఒక గొప్ప అనుభూతిగా భావిస్తారు. భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు, స్వామివారి ఆశీస్సులు పొందుతారు. ఈ తిరుణాల ఒక పండుగ వాతావరణాన్ని కలిగిస్తుంది. వీధులన్నీ భక్తులతో నిండిపోతాయి, ఆధ్యాత్మిక గీతాలు మారుమోగుతాయి.




**పెద్ద రథం తిరునాళ్లను జయప్రదం చేయండి**

ఈ సందర్భంగా జనసేన నాయకులు మండలనేని చరణ్ తేజ మాట్లాడుతూ, చిలకలూరిపేట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పెద్ద రథం తిరుణాల ఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపారు. ఇది మన సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. ఈ తిరుణాలకు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని, తిరుణాలను జయప్రదం చేయాలని ఆయన భక్తులందరినీ కోరారు. పెద్ద రథం తిరుణాల ఈ ప్రాంతంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. ఈ తిరుణాల సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు భక్తులను ఎంతగానో అలరిస్తాయి. స్థానిక కళాకారులకు ఇది ఒక వేదికగా నిలుస్తుంది. చిలకలూరిపేట మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఈ నెల 12వ తేదీ సోమవారం నాడు జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పెద్ద రథం తిరుణాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుకుంటున్నారు.

## రేపు సింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలు

**పెన్ పవర్ కారంపూడి మే 10:**

కారంపూడి మండలంలోని పేట సన్నిగండ్ల గ్రామ శివారులోని సింగరుట్ల లో వేంచేసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలను ఆదివారం వ్యవస్థాపక ధర్మకర్త గుండాల. శ్రీనివాసరావు, కార్యనిర్వహణ అధికారి చపారపు. శివ నాగిరెడ్డి మరియు గ్రామ ప్రజలు, పెద్దల సహకారంతో రేపు ఘనంగా నిర్వహించనున్నారు. సింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఉదయం తొమ్మిది గంటలకు నరసింహస్వామి హోమం నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు కళ్యాణ మహోత్సవం వేడుకలు నిర్వహించనున్నారు. అనంతరం దేవాలయంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం 7గంటల నుండి సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. స్వామి వారి కల్యాణ మహోత్సవం వేడుకల్లో మండలంలోని ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారి కోరారు.



# దేశ రక్షణ నిధికి ప్రవీణ్ విరాళం అభినందనీయం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## రూ.25,000 చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేత

**కందుకూరు పెన్ పవర్, మే 10:**

దేశ రక్షణ నిధికి కాకుమాని ప్రవీణ్ కుమార్ రూ.25,000 విరాళం ఇవ్వడం ఎంతో అభినందనీయమని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం కందుకూరు టిడిపి కార్యాలయంలో, శ్రీ సత్య సాయి జ్యువెలర్స్ యజమాని కాకుమాని ప్రవీణ్ కుమార్ ఈ విరాళాన్ని చెక్కు రూపంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం 24 గంటలూ అప్రమత్తంగా ఉండే మన సైనికుల ధైర్య సాహసాలను మనం ఎప్పటికీ మరిచిపోవద్దు. వారు కాపాడే గౌరవంతోనే మనం కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడుపుతున్నాం. దేశ భద్రత కోసం మనం చేసే సహాయం, విరాళాలు వారికి అండగా నిలుస్తాయని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ రక్షణ వ్యవస్థ బలోపేతంగా పనిచేస్తుంది అన్నారు.కాకుమాని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, 1971లో భారత్ - పాకిస్తాన్ యుద్ధ సమయంలో అన్న ఎన్టీఆర్ గారు ఏర్పాటు చేసిన నిధిని గుర్తు చేసుకుంటూ, ఆయన స్ఫూర్తితోనే నేను ఈ విరాళాన్ని అంద చేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు వెంకట సుధాకర్, తాత లక్ష్మీనారాయణ, కోట వెంకట నరసింహం, కోటా కిషోర్, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, చక్కా వెంకట కేశవరావు, కంకణాల వెంకటేశ్వర్లు, కొత్త నరేంద్ర, ఇన్నమూరి నరసింహ, పబ్బిశెట్టి వరదరాజ, కటకం నరసింహారావు, గుర్రం అల్లూరయ్య, ఇస్కాల మధు, మద్ది ప్రసాద్, చల్లగాలి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## డి ఆర్ ఎన్ ఎస్ సి వి ఎస్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ఉద్యోగులు లక్ష రూపాయల విరాళం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 10**

చిలకలూరిపేట : డి ఆర్ ఎన్ ఎస్ సి వి ఎస్ డిగ్రీ కళాశాల నాన్ టీచింగ్ రిటైర్డ్ ఉద్యోగులు కాకుమాను పుల్లారావు, వెంకట నరసమ్మ దంపతులు కళాశాల అభివృద్ధికి ఒక లక్ష రూపాయల విరాళాన్ని చిలకలూరిపేట విద్య సంఘము అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు కి ,కార్యదర్శి మైలవరపు శివానంద కుమార్ కి అందజేశారు. ఈ సందర్భంగా తేళ్ల సుబ్బారావు మాట్లాడుతూ 40 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన దంపతులు కళాశాలకు లక్ష రూపాయలు విరాళం అందించటం వారికి కళాశాల మీద ఉన్న అభిమానానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు బి సి సంఘం అధ్యక్షులు కాకుమాను రమేష్, సీనియర్ పాత్రికేయులు కాకుమాను వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో మదర్స్ డే కార్యక్రమం



**వేటపాలెం,పెన్ పవర్,మే 10**

వేటపాలెం మండలం రామన్నపేట అంగన్వాడీ కేంద్రంలో సూపర్ లైజర్ పుష్పవల్లి శనివారం మదర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రతి చంటి బిడ్డకు తొలి గురువు తల్లి అని ఆమె రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిది అన్నారు. తల్లి నేర్పిన విద్యాబుద్ధులు ద్వారానే పిల్లల పెరిగి ఉత్తమ పౌరులుగా ఎదుగుతున్నారన్నారు. చిన్నారులు వారి తల్లులకు పాదాభివందనం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు నాగూర్, అలివేలు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం గ్రానైట్ లారీ బోల్తా ముగ్గురు మృతి

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన బాపట్ల డిఎస్పి రామాంజనేయులు







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 10:**

పర్చూరు మండలం తిమ్మరాజుపాలెం వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మార్టూరు నుంచి గుంటూరుకు గ్రానైట్ పలకల లోడుతో వెళుతున్న లారీ బోల్తా పడటంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు మార్టూరు కు చెందిన పాలపర్తి శ్రీను, ప్రభుదాస్, నూతలపాడు కు చెందిన సురేంద్రబాబు గా గుర్తించారు. బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.

## వర్చ్యూసా క్యాంపస్ డ్రైవ్

## 11 మంది ప్రకాశం విద్యార్థుల విజయ యాత్ర



**కందుకూరు పెన్ పవర్, మే 10:**

కందుకూరులోని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో మే 9న మల్టీ నేషనల్ సంస్థ వర్చ్యూసా ఆధ్వర్యంలో ప్లేస్మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించబడింది. కెపిఐ అనాలిస్ట్ (హైదరాబాద్) ఉద్యోగాల కోసం జరిగిన ఈ డ్రైవ్‌లో ఈసిఇ, సిఎస్ఇ, ఇఇఇ, సైబర్ సెక్యూరిటీ, ఏఐ శాఖలకు చెందిన 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మూడు దశల్లో జరిగిన ఎంపిక ప్రక్రియలో 11 మంది విద్యార్థులు విజయాన్ని సాధించారు. కరస్పాండెంట్ డా. కె. రామయ్య మాట్లాడుతూ ప్రపంచ స్థాయి కెరీర్ అవకాశాలను అందించేలా మా విద్యార్థుల్ని తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఈ విజయం మా స్థిరమైన శిక్షణా మిషన్‌కు నిదర్శనం. విజేతలకు హృదయపూర్వక అభినందనలు అన్నారు. సాంకేతిక డైరెక్టర్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, మా కళాశాల సాంకేతికత, నైపుణ్యాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. ప్రతిసారీ మార్కెట్‌కు అనుగుణంగా శిక్షణను అందించడమే మా విధానం. విద్యార్థులే కాక, శిక్షక బృంద కృషికి ఇది ప్రశంసనీయ ఫలితం అన్నారు. ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవి కుమార్, విద్యార్థుల కృషి, శిక్షణ, ప్రోత్సాహం కలిసివచ్చినప్పుడు ఇలాంటి ఫలితాలు సాధ్యం. కళాశాల ప్రతిష్ఠను మరింతగా పెంచే ఘట్టం ఇది అని అభిప్రాయపడ్డారు. వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు వ్యాఖ్యానిస్తూ విద్యార్థుల పట్టుదల, సమర్థత ఈ విజయానికి బలమైన మూలాధారాలు. వారి నైపుణ్యం సంస్థల దృష్టిని ఆకర్షించింది అని తెలిపారు. ఈ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించిన ప్లేస్మెంట్ అధికారి ఎన్.ఎల్. సాహిత్య తో పాటు, అకాడమిక్ ఇన్చార్జి షేక్ నాగుల మీరవలి, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్లు నల్లూరి సుమలత, సి. హెచ్. భరద్వాజ్ లకు యాజమాన్యం అభినందనలు తెలిపింది.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణం

### :ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఇంటూరి -ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు



**ఉలవపాడు పెన్ పవర్, మే 10**

మండలంలోని పెదపట్టపుపాలెం పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ స్వాములు కళ్యాణం సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే కి వేద పండితులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, శ్రీ సీతారాముల ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నానని ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం నాకు సంతోషంగా ఉందన్నారు. గ్రామస్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు పార్టీ నాయకులు మేళ తాళాలతో ఘనస్వాగతం పలికారు. ఈ మహోత్సవంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సురేష్ రెడ్డి కి సత్కారం

**కందుకూరు పెన్ పవర్, మే 10:**

పట్టణంలో బాజపా కార్యాలయం నకు విచ్చేసిన ఏపీఎస్ఆర్టీసీ సింహపురి జోన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి విచ్చేయగా వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కారించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం కందుకూరు డిపో నుండి మార్కాపురం సింగరాయకొండ నుండి నైట్ సర్వీస్ లను పునరుద్దరణ బెంగుళూరుకు విశాఖపట్నం లకు అదనపు సర్వీస్ లను కోరగా పరిశీలన జరుపమని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గసమన్వయకర్త గట్టమనేని హరిబాబు, పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు, ఉపాధ్యక్షులు అమలానాదుని మాల్యాద్రి నాయుడు, ప్రధాన కార్యదర్శి చుండి మురళిధర్, సీనియర్ నాయకులు ముప్వల భూషయ్య, స్థానిక హరిణి, లీలా దంత వైద్యశాల వైద్యులు తన్నీరు



## ఉండవల్లి శ్రీదేవిని కలిసిన గోచిపాతల మోషే



**కందుకూరు పెన్ పవర్,మే 10**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవిని తాడేపల్లిలోని మాదిగ కార్పొరేషన్ కార్యాలయం నందు శనివారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా చైర్మన్ శ్రీదేవితో మోషే మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇవ్వనున్న సబ్సిడీ రుణాలలో మాదిగలకు అధికశాతం అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ సాధ్యమైనంత మేరకు సబ్సిడీ రుణాలలో మాదిగలకు అధికశాతం అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. చైర్మన్ ను కలిసిన వారిలో ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ , ఆలూరి ఆనంద్ , దివి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## బీసీ మహిళ పై దౌర్జన్యం దారుణం

### వైసిపి బీసీ అధ్యక్షుడు వల్లపు ఏడుకొండలు



**కందుకూరు పెన్ పవర్, మే 10**

బీసీ మహిళ అయినా విడుదల రజినిపై దౌర్జన్యంగా ప్రవర్తించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్సిపి కందుకూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వల్లపు ఏడుకొండలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. టిడిపి నాయకుల ప్రోత్సాహంతో రజనీ కారును బలవంతంగా ఆపి మహిళ అని కూడా చూడకుండా సిఐ స్వయంగా ఆమెను గెంటి వేసి కారులోకి దౌర్జన్యంగా వెళ్లడం దారుణమని అన్నారు. బీసీలపై ఇలాంటి దాడులు చేస్తే సహించే ప్రసక్తే లేదని ఏడుకొండలు హెచ్చరించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఇత్తడి అంజలికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వారి పెళ్లి కానుక

## నవవధువు ఇత్తడి అంజలికి పదివేల పెళ్లికానుకను అందజేసిన ఎమ్మెల్యే

**ఉదయగిరి పెన్ పవర్ - మే 10**

ఉదయగిరి మండలం నేలటూరు గ్రామానికి చెందిన ఇత్తడి తిరుపతిరావు శ్రీమతి సుజాత దంపతుల ప్రధమ పుత్రిక చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి ఇత్తడి అంజలి వివాహం 11వ తేదీ ఆదివారం జరుగునుంది. వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని పేద కుటుంబానికి చెందిన నవవధువు అంజలికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ అధినేత ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పదివేల రూపాయల పెళ్ళికానుకను నేలటూరు గ్రామంలో గ్రామస్తులు నాయకుల సమక్షంలో శనివారం అందజేశారు. అనంతరం ఆశీర్వాదాలు అందించారు. పేదవారికి ఉడతా భక్తిగా సహాయం అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# విపత్తు నిర్వహణ, ప్రాధమిక చికిత్సపై అవగాహనా సదస్సు







**కావలి పెన్ పవర్- మే 10.**

ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాలలో భాగంగా స్థానిక క్రిస్టియన్ పేటలోని డాక్టర్ శ్రీధర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో బేసిక్ లైఫ్ సపోర్ట్ స్కిల్స్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్న, ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు డాక్టర్ పాముూరు శ్రీధర్ అధ్యక్షత వహించగా, విపత్తు నిర్వహణ శిక్షకులు బీద లక్ష్మానంద శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మానంద మాట్లాడుతూ, వివిధ రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారిని, సురక్షితంగా, సకాలంలో దగ్గరలోని ఆసుపత్రికి తరలించడం, ప్రాధమిక చికిత్స చేయడంపై వివరించారు. ఎటువంటి వైద్య పరికరాలు లేకపోయినా అందుబాటులో ఉన్న కర్రలు, దుప్పట్లను స్ట్రెచర్ గా ఉపయోగించడం, అవికూడా లేనప్పుడు చేతులతోనే ఎత్తుకుని సురక్షిత ప్రాంతానికి చేర్చడం ప్రదర్శనా పూర్వకంగా వివరించారు. గుండె, ఊపిరితిత్తులు ఆగిపోయినప్పుడు 4 నిముషాల లోపల సిపిఆర్ ( కార్డియో పల్మనరీ రెసుసైటేషన్ ) ప్రక్రియ ద్వారా మనిషిని బ్రతికించవచ్చని అన్నారు. ఈ ప్రక్రియను ఆసుపత్రుల సిబ్బందితో పాటు ఇంటికి కనీసం ఒక్కరు నేర్చుకోవాలని లక్ష్మానంద పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు, పాలకమండలి సభ్యులు యస్కె అబ్దుల్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నాగంపల్లి, గ్రామ పంచాయతీలో టిడిపి గ్రామ సభ

## ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కాకర్ల





**సీతారాంపురం పెన్ పవర్ - మే 10**

సీతారాంపురం మండలం చిన్నాగంపల్లి, గ్రామ పంచాయతీలో టిడిపి గ్రామసభ శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.. అనంతరం గ్రామసభ నిర్వహించి మండల నాయకులు మరియు గ్రామ నాయకులు సమక్షంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమిష్టిగా కృషి చేసి గ్రామాల అభివృద్ధి తో పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వ్యక్తిగత అజెండాలు ఉండవని, అందరి అజెండా టిడిపి పార్టీని బలోపేతం చేయడమేనని తెలిపారు. గ్రామ సభలో పాల్గొన్న గ్రామ నాయకులకు, మండల నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఉదయగిరి పెన్ పవర్- మే 10**

వరికుంటపాడు మండలం సాతువారిపల్లె గ్రామంలో గ్రామస్తుల చే నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీ సీతారామ, లక్ష్మణ, హనుమంతు సమేతంగా జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని స్వామివారికి కర్పూర హారతులు అందజేశారు. యాగశాలలోని నవగ్రహ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ సీతారాముల స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ముందుగా ఆలయ అర్చకులు గ్రామస్తులు నాయకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలం మరియు గ్రామ నాయకులు భక్తులు ఉన్నారు.

## జన విజ్ఞానవేదిక కార్యకర్తలుకు

# సైన్స్ పై అవగాహనా శిక్షణ

**కావలి పెన్ పవర్ - మే 10**

జనవిజ్ఞాన వేదిక నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కావలి పట్టణములోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ- కావలి బ్రాంచ్ ప్రాంగణములో శనివారం జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎన్.పి.సి. ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జన విజ్ఞానవేదిక కార్యకర్తలుకు సైన్స్ పై అవగాహనా శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సంస్థ గౌరవ అధ్యక్షులు మరియు సీనియర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ చేతుల మీదగా కావలి రూరల్ మండలంలో 10వ తరగతి(ఎస్.ఎస్.సి)-2025 పరీక్ష ఫలితాలులో ప్రభుత్వ పాఠశాల అయిన జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల - సర్వాయపాలెంలో చదివిన విద్యారిని కుమారి ఐ. జ్యోత్స్న కు 592/600 మార్కులు సాధించిన శుభ సందర్భంగా జన విజ్ఞాన వేదిక పట్టణశాఖ నగదు బహుమతి ఇచ్చి సత్కరించి భవిష్యత్ లో ఇదేవిధముగా కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని అభినందించడం జరిగింది.జ తదుపరి ఈ శిక్షణ తరగతులులో డాక్టర్ కాలేషా భాష - శాస్త్రియ దృక్పథం - సవాళ్లు, ఎం.వి . చలపతి - జీవ పరిణామం, డాక్టర్ సుధాకర్ రెడ్డి -వాతావరణమార్పులు - వడగాల్పులు తీవ్రత, %శ్రీ%. శంకరయ్య - ప్రజా సైన్స్ ఉద్యమ నిర్మాణం తదితర విషయాలు మీద చాలా చక్కగా విషయ అవగాహనా చేస్తూ వివిధ ఆడియో, వీడియో, డేమో క్లిప్పింగ్స్ తో భోదిస్తూ సభ్యులు ప్రశ్నించే వివిధ ప్రశ్నలు, అనుమానాలును చాలా చక్కని ఉదాహరణల ద్వారా నివృత్తి చేస్తూ వాస్తవిక ప్రపంచంలో ప్రతీ నిత్యం ప్రజలు పాటించే ఆచార వ్యవహారాలు, సమాజ కట్టుబాట్లు, ఆహారపు అలవాట్లు,ప్రకృతి లో జరుగుతున్న మార్పులు, ప్రాచీన చరిత్ర, అనుభవముల ద్వారా మనం నేర్చుకోవాల్సిన



విషయాలు మొదలైన విషయాలు గురించి తమ అమూల్యమైన, సందేశాత్మక భోధన చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణారెడ్డి మరియు మాజీ ప్రధాన కార్యదర్శి మాదాల రాము, రాష్ట్ర నాయకులు ఎన్.శంకరయ్య, ఏ. విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శిలు పి.జానకిరామ్, వి.మాధవ మరియు జిల్లా కార్యవర్గ సభ్యురాలు కుమారి జి.కళ్యాణి, జిల్లా నాయకులు ఆకుల రమణయ్య, లోక్ సత్తా రాష్ట్ర కమిటీ సభ్యులు మాలకొండారెడ్డి, యూ.టి. ఎఫ్. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యురాలు బి.శ్రీదేవి, సీనియర్ యూ.టి.ఎఫ్ నాయకులు సంపత్ కుమారి, కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, ట్రెజరర్ సుబ్బరామశర్మ, తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణ చర్యలు






**సీతారాంపురం పెన్ పవర్-మే10**

సీతారాంపురంలో శనివారం ఉదయం దోమల నివారణ చర్యల కు నిమిత్తం సీతారాంపురం లోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్ నందు దోమల నివారణ కొరకు. పిచికారి చేశారు.జిల్లా కలెక్టర్ గారు, జిల్లావైద్య ఆరోగ్య శాఖాదీ గారు, జిల్లా మలేరియా అధికారి గారి ఆదేశాలు మేరకు జిల్లా నందు గల విద్యార్థుల హాస్టల్స్ స్ప్రేయింగ్స్ లో భాగములో సీతారామాపురము మండలం లోని అయ్యవారిపల్లి హాస్టల్, మోడల్ స్కూల్, కేజీబీవీ స్కూల్ నందు దోమలు నివారణకు 25%మలా థియన్ ఫోకల్ స్ప్రే చేయడము జరిగినది. ముఖ్య ముగా దోమల వలన వచ్చు మలేరియా ను అరి కట్టుటకు విద్యార్థులు నిద్రించు గదులకు వేసవి సెలవులు తర్వాత విద్యార్థులు వచ్చే సమయానికి రెడీ చేయడము జరిగినది. ఈ కార్యక్రమములో ఉదయగిరి యూనిట్ ఆఫీసర్ నౌషాద్, మజీద్, శేఖర్ రాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అన్నొస్తే సంబరమే.. సురేష్ అన్నకు వీరాభిమానులం

## సీతారాంపురం పసుపుదళం నాయకత్వంలో బైక్ దండు కదిలింది.

## గ్రామ సభకు వస్తున్న ఎమ్మెల్యే కి పసుపు సైన్యం బైకు ర్యాలీతో, గజమాలతో ఘన సుస్వాగతం.



**సీతారాంపురం పెన్ పవర్ - మే 10**

ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండాను ఎగరవేసి ప్రతిపక్ష నేతలకు ముచ్చమటలు పట్టించిన ప్రజా సేవకుడు, నిత్య కృషివలుడు, అలుపెరగని పోరాట యోధుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్న వస్తే సంబరమే అంటూ సీతారాంపురం మండల నాయకులు అభిమానులు, తెలుగుదేశం జెండాలను చేత బట్టి ద్విచక్ర వాహనాలపై తెలుగుదేశం జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున పసుపుదళం బయలుదేరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి ఘన స్వాగతం పలికారు. బైక్ ర్యాలీలో బయలుదేరిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి క్రేన్ ద్వారా గజమాల తో సుస్వాగతం పలికారు. భారీ ఎత్తున బాణా సంచాలు పేల్చారు. తెలుగుదేశం నినాదాలతో ఓరెత్తిపోయింది. సీతారాంపురం మండలం అయ్య వారి పల్లి నుండి చిన్నాగంపల్లి మీదుగా మండల కేంద్రానికి ర్యాలీ సాగింది. అనంతరం అక్కడ మండల నాయకత్వంలో గ్రామ నాయకుల సారథ్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతటి ఘన స్వాగతం పలికిన మీకు రుణపడి ఉంటాను అన్నారు. ప్రతి ఒక్కరం తెలుగుదేశం అజెండాతో ముందుకు వెళ్లి ఉదయగిరిని అగ్రగామిగా నిలుపుదామన్నారు. పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.



## ఉమా కమండలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సదస్యం (మహాదాశీర్వచనం)



**ఆత్రేయపురం పెన్ పవర్ మే 10:** ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో వేంచేసి యున్న శ్రీ ఉమాకమండలేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో శనివారం ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకము అమ్మవారికి కుంకుమార్చన పూజలు ఆలయ అర్చకులు కె గౌరీ శంకర శర్మ అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నిత్య ఉపాసన, బలిహరణ, సదస్యం (మహాదాశీర్వచనం) అనంతరం నీరాజనం మంత్రపుష్పములతో స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం కనులరా తిలకించడానికి వచ్చిన భక్తులకు స్వామివారి ప్రసాదాలను అందజేశారు . ఆలయానికి వచ్చిన భక్తులకు తగు ఏర్పాటు చేసినట్టు ఆలయ ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. వెంకట రమణ మూర్తి తెలిపారు.

## రమా సత్యనారాయణ స్వామి కళ్యాణం మహోత్సవం




**ఆత్రేయపురం పెన్ పవర్ మే 10:** ర్యాలి గ్రామంలో వేంచేసి యున్న పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ సన్నిధిలో ఉన్న శ్రీ రమా సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు ఉదయం స్వామివారి నిత్యర్చన అమ్మవారికి కుంకుమ పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నిత్య ఉపాసన బలిహరణ,, సదస్యం (మహాదాశీర్వచనం ) అనంతరం నీరాజనం మంత్రపుష్పంతో స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం స్వామివారి కల్యాణం తిలకించడానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలను అందించారు.

## ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఎన్నో ఏళ్లగా తీరని సమస్య పరిష్కారం
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు



**ఆలమూరు, పెన్ పవర్,మే10:** ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షులు, ఉత్తమ సేవా అవార్డు గ్రహీత, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ స్టేట్ వైస్ చైర్మన్ గారపాటి శ్రీనివాస్ చౌదరి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు శివారు పెనికేరు,కలవచర్ల, గ్రామాల మధ్య రైతులకు సాగునీరు అందించే కోటు (నీటి కాలువ) పూడికతీత పనులను భారీ ప్రోక్లైన్ల సహకారంతో శనివారం ప్రారంభించారు. ఇటీవల పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించి ఈ పనులను ప్రారంభించారు. రైతుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి ఆయకొట్టు వరకు సాగునీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతుల సాగునీరు ఇబ్బందులను అధిగమించేందుకే కోటు కాలువ పూడికతీత పనులు ప్రారంభించమన్నారు. ఎన్నో ఏళ్లగా ఈ కోటు కాలువలో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో వేసవికాల సమయంలో కిందనున్న పంట పొలాలకు సాగునీరు అందక, అలాగే వర్షాకాల సమయంలో చొప్పెల్ల,జొన్నాడ, పెనికేరు, కలవచర్ల,ఆలమూరు గ్రామాల నుండి వచ్చే నీరు పోటెత్తడంతో 300 ఎకరాల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సుమారు నాలుగు కిలోమీటర్ల మేర ఉన్న ఈ కోటు కాలువను పలువురు ఆక్రమించుకోవడంతో చేనుగట్లు సరైన రీతిలో లేకపోవడంతో నీరు ప్రవహించడం లేదని,అదేవిధంగా కోటు కాలువ పరిసర ప్రాంతాల్లో పలు గ్రామాలకు చెందిన చెత్తను తీసుకువచ్చి డంపు చేయడంతో నీరు నిలిచిపోతుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోటు సమస్యలను పరిష్కరించి ఆక్రమణలను తొలగించాలన్నారు. ఈ మేరకు పలువురు రైతులు గారపాటి శ్రీనివాస్ చౌదరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

# అమ్మను మించిన దైవం లేదు



### ఆకట్టుకున్న తల్లులకు పాదపూజ
### తొలి గురువు అమ్మను పూజించాలి

**ఆలమూరు, పెన్ పవర్,మే 10:** అమ్మతనం కన్నా కమ్మనైనది ఈసృష్టిలో లేదని, అమ్మను అందరూ దైవంగా ఆరాధించి పూజించాలని కొత్తపేట ఐసీడీఎస్ సీడీపీఓ అధికారి గజలక్ష్మి అన్నారు. మదర్స్ డేను పురస్కరించుకుని ఒక రోజు ముందుగా మండల కేంద్రమైన ఆలమూరులో గ్రామ అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈకార్యక్రమాన్ని సీడీపీఓ గజలక్ష్మి ప్రారంభించారు. స్థానిక యానాదులపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లికి వందనం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. అంగన్‌వాడీ చిన్నారులందరూ తమ తల్లులకు కాళ్లు కడిడి పాదపూజ చేసి అశీర్వచనాలు అందుకున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సీహెచ్.సరోజారాణి, జి.లక్ష్మీకుమారి జి.సూర్యకుమారి. వి.ఆనందకుమారి, ఎం.రామలక్ష్మి, డి.మణి, బి.వరలక్ష్మి, డి.శ్యామల తదితరులు ఈసందర్భంగా మదర్స్ డే ఆవశ్యకతను వివరించారు. ప్రతి బిడ్డ తొలి పలికే అమృతం లాంటి పదం అమ్మ అని తెలియజేశారు. అమ్మ లేకుంటే ఈసృష్టే లేదేని, ప్రేమమూర్తి లాంటి అమ్మ రుణాన్ని ఎన్నటికి తీర్చుకోలేనిదన్నారు. జీవితంలో తొలి గురువుగా భావించే తల్లిని అందరూ ఎల్లప్పుడు గౌరవించి అమె అడుగుజాడల్లో నడవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లోనున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ శాఖ ఆదేశాల మేరకు తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మదర్స్‌డేను పురస్కరించుకుని ఆలమూరు శివారు యానాదుల పేటలోనున్న 168 అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న సీనియర్ హెల్పర్ గంధం రత్నంకు ఘన సత్కారం జరిగింది. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో సుమారు 35 యేళ్ల నుంచి సుదీర్ఘంగా సేవలను అందిస్తున్న ఆమెను గ్రామస్తుల సమక్షంలో గ్రామ అంగన్‌వాడీ కార్యకర్తలందరూ దుశ్శాలువ కప్పి నూతన వస్త్రాలను. పూలు, పండ్లను అందజేసి ఘనంగా సత్కరించారు. సూపర్‌వైజర్లు టిఎన్‌వి.నాగలక్ష్మి, బి,వరలక్ష్మి, వై.అరుంధతి పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పంపిణీపై విజిలెన్స్ మరింత విస్తృత పరచాలి

**-లక్ష్యాల నిర్ధారణలో అలసత్వం చూపవద్దు**
**- కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, మే 10:** రబీ సీజన్లో ధాన్యం సేకరణ విషయంలో కార్యాచరణ సిద్ధం చేసుకునే విధానంలో దిగుబడుల అంచనా మేరకు లక్ష్యాలను నిర్దేశించు కోవాలని, పిడిఎస్ లక్ష్యాలను అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకునే బాధ్యత, అందుకు అనుగుణంగా ఫోర్టిఫైడ్ రైస్ నిల్వలు జిల్లా మేనేజర్(పౌర సరఫరాల) పై ఉందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడుతో రబీ ధాన్యం సేకరణ, సిఎమ్ఆర్ లక్ష్యాలు, పిడిఎస్ బియ్యం పంపిణీ, కెర్నల్ వెరైటీ, రబీ సీజన్ ప్రారంభం నాటికి స్టాక్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రబీ సీజన్లో ధాన్యం సేకరణ విషయంలో నిర్దిష్టమైన కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని, ఆమేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. పిడిఎస్ బియ్యం సరఫరా విధానంలో ఎటువంటి అవకతవకలు లేకుండా పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. సీజన్ ప్రారంభం నాటికి ముందే పిడిఎస్ బియ్యం కోసం నిర్దేశించుకున్న ఫోర్టిఫైడ్ రైస్ నిల్వ ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. సిఎమ్ఆర్ కింద 27,722 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ విషయంలో ఇప్పటి వరకు 22,533 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి అయిందని, వాటికి సంబంధించి రసీదు నిర్ధారణ చేసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన 5,191మెట్రిక్ టన్నులకు మిల్లుల నుంచి రసీదులు పొందాల్సి ఉందన్నారు. పౌర సరఫరాల సంస్థ ద్వారా ప్రజా పంపిణీ కోసం కేటాయించే వరిలో సూక్ష్మపోషకాలను జోడించడం కోసం అవసరమైన ఫోర్టిఫైడ్ రైస్ ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మిల్లింగ్, ప్రాసెసింగ్ సమయంలో వరిలో కోల్పోయిన సూక్ష్మపోషకాలను పునరుద్ధరించడానికి, ఇతర విటమిన్లు, ఖనిజాలను జోడించడం ద్వారా విటమిన్లు, ఖనిజాల స్థాయిని పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం సేకరించిన బియ్యంలో ఫోర్టిఫైడ్ రైస్ నిర్దేశించిన పాళ్లలో కలప వలసి ఉంటుందన్నారు. సిఎమ్ఆర్ మిల్లులు వద్ద ధాన్యం నిల్వలు, ధాన్యం ఆడడం ద్వారా ఉత్పత్తి అయిన బియ్యం, అంతకు ముందు మిల్లులు వద్ద ఉన్న స్టాక్ తనిఖీ చేసుకుని మాత్రమే నిర్ధారణ చేయాలన్నారు. పునర్ వినియోగ విధానంపై దృష్టి పెట్టడం తప్పనిసరి అన్నారు. ఇందు కోసం అవసరమైన విజిలెన్స్ కార్యక్రమాలు సమాంతరంగా చేపట్టనున్నట్లు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. జిల్లాకు 1258.664 మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చెయ్యగా, జిల్లాలో 232 ఎమ్.టి లు వినియోగించగా 67 ఎమ్.టి లు నెల్లూరుకు, ఇంకా 789 ఎమ్.టి లు గోడౌన్ స్టాక్ రూపంలో ఉన్నట్లు తెలిపారు. ఇంకా 181.58 ఎమ్.టి లు నిలవ ఉందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం సేకరించిన బియ్యంలో ఫోర్టిఫైడ్ పోషక విలువలు పెంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీటి విషయంలో ఎటువంటి అవకతవకలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందు కోసం రవాణా వ్యవస్థపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పర్యవేక్షణ తప్పనిసరి చెయ్యలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి ఎమ్.ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ టి.రాధిక, వ్యవసాయ, మార్కెటింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# లేటరైట్ కు అనుమతులు ఇవ్వరాదు



- అమాయకులను మభ్య పెట్టి భూ పట్టాలను సేకరిస్తున్నారు
- దీనికి వత్తాసు పలుకుతున్న కొంతమంది అధికారులు నాయకులు తీరు మార్చుకోవాలి
- బి సి వై పార్టీ జిల్లా ఇంఛార్జి రైతు సంక్షేమ సేవ సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో రాజన్

**జి.మాడుగుల: పెన్ పవర్: అల్లూరి సీతారామరాజు జిల్లా. మే (10 )** జి.మాడుగుల మండలం నుర్మతి పంచాయతి నుర్మతి గ్రామంలోని లేటరైట్ కొండను సందర్శించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తవ్వకాలను అడ్డు కుంటామని చట్టా ప్రకారంగా పోరాడుతామని అన్నారు ఏజెన్సీ మన్య ప్రాంతంలో మైనింగ్ మాఫియా విచ్చల విడిగా చెలరేగుతు స్థానిక గిరిజనుల పేరుల మీద మైనింగ్ అనుమతులు తెచ్చుకుని 1/70 చట్టాన్ని తూట్లు పొడుస్తోన్నారని అన్నారు. అమాయక ఆదివాసులను మభ్య పెట్టీ కొంతమంది స్థానిక నాయకుల అండదండలతో బలవంతపు తీర్మానాలు సేకరించి అటవి సంపద కొల్లగొడుతున్నారు గిరిజన నాయకులు చూసి చూడనట్టు వ్యవహరించడం విడ్డూరం నాడు ఒక కొన్ని ప్రాంతంలో మొదలుపెట్టి నేడు ఏజెన్సీ ప్రాంతమంత ప్రాకుతున్నారు. ఈ మైనింగ్ మాఫియాను తిప్పి కోటవలసిన బాధ్యత ప్రతి ఒక ఆదివాసికీ ఉంది ఆదివాసీ జాతికి జీవనాధారమైన కొండలను అభివృద్ధి పేరుతో అమాయకులను మాయమాటలను చెప్పి ధ్వంసం చేస్తే ఊరుకోము ఇప్పటికే %+ఖ% వీధి మండలం చాపరతి పాలెం మరియు నుర్మతి కొండలను తవకలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం ఉంది దీనిని వెనక్కి తీసుకోవాలి లేదంటే భారీ మూల్యం చెల్లించుకొని ప్రజా ఆగ్రహానికి గురి కాక తప్పదు అనీ అన్నారు రెవెన్యూ అధికారులు అనుమతులను ఆపాలి లేదంటే మేము కోర్టు నీ ఆశ్రయించి ఆదివాసీ హక్కుల వ్యతిరేకులను శిక్ష పడేలా చేస్తాము కూటమి నాయకులు దీనిని స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి అనుమతులను అపాలి మరియు ఆదివాసీ ప్రజానీకం తాత్కాలిక సుకాల కోసం ఆశించకుండా రాబోయే తరాల భవిష్యత్తు కోసం ఆలోచించాలన్నారు ప్రతి ఒక్కరూ మైనింగ్ తవ్వకాలను జరిపితే భవిష్యత్ తరాలకు కలిగే అన్నార్ధలను అవగాహన పరుచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమమానికి పీసా కమిటీ సభ్యులు వీ బలన్న, టీవీ రమణ జనసేన పార్టీ మండల అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీ బ్రహమాలింగం,సాంబ,గణేష్,తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ వైరులు తగిలి 23 గొర్రెలు మృతి-4లక్షల 30 వేలు నష్టం

**చోడవరం పెన్ పవర్ మే 10:** చోడవరం మండలం గంధవరంలో కరెంటు షాక్ తగిలి సుమారు 23 గొర్రెలు చనిపోయాయి. గొర్రెలు వున్నా షెడ్ దగ్గర ఉన్న కరెంటు పోల్ ద్వారా గొర్రెల రెకుల షెడ్ ద్వారా ఇనుపకంచికి కరెంటు పాస్ అయ్యి ఆ కంచెని గొర్రెలు తాకడంతో గొర్రెలు పెంపకం దారుడు దేవర నారాయణ గొర్రెలు చనిపోవడం జరింగింది. దీంతో ఆయన కన్నీరు మున్నీర్ గా భాదిస్తున్నారు. ఈ సంఘటన స్థలానికి ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్ శుక్రవారం పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మృతి చెందిన గొర్రెల 4 లక్షల 30 వేలు విలువ ఉంటాయని ఈ గొర్రెల మృతి చెందడంతో ఈ గొర్రెల పెంపకం రైతు కురుమ దాసు నారాయణ తమ యొక్క జీవనోపాధి కోల్పోయాడని మృతి చెందిచన గొర్రెలకు నష్టపోవడం చెల్లించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సంఘటన స్థలానికి ఎలక్ట్రికల్ నర్సీపట్నం డి ఈ, చోడవరం ఏఈ, స్థానిక సందర్శించి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. స్థానిక పశు వైద్య అధికారి పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంసి అధ్యక్షులు పల్లా నర్సింగరావు, మాజీ సర్పంచులు మొల్లి రామకృష్ణ, పల్ల అర్జున, మొల్లి అప్పలనాయుడు, పల్లా అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సిందూర్... దాడుల్లో హతమైన ఉగ్రవాదులు వీరే!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడికి ప్రతికారంగా మే 7వ తేదీ తెల్లవారుజామున 1:05 నుంచి 1:30 వరకూ పాక్, పీఓకే లోని ఉగ్రశిబిరాలపై భారత సైన్యం విరుచుకుపడిపోయింది. కేవలం 25 నిమిషాల్లో 9 ఉగ్రశిబిరాలు, 100కు పైగా ఉగ్రమూకల నాశనం జరిగింది. ఈ సమయంలో ఆ దాడుల్లో మరణించిన ఉగ్రవాదుల పేర్లు బయటకు వచ్చాయి.అవును... కేవలం 25 నిమిషాల వ్యవధిలో దాదాపు 970 కి.మీ. విస్తీర్ణంలో 100మందికి పైగా ఉగ్రమూకలను భారత సైన్యం మట్టుబెట్టింది. ఈ స్థాయిలో దత్తపుత్రుల చావు వార్త విని పాక్ విలవిల్లాడింది! ఈ సమయంలో.. ఆ దాడుల్లో మరణించిన ఉగ్రవాదుల పేర్లు తెరపైకి వచ్చాయి. వారంతా లష్కరే తోయిబా, జైషే మహ్మద్ సంస్థలకు చెందిన కీలక వ్యక్తులుగా చెబుతున్నారు.

భారత దాడుల్లో మరణించిన అనేక మంది ఉగ్రవాదుల్లో ప్రస్తుతం ఐదుగురు పేర్లు బయటకు రాగా.. లష్కరే తోయిబాకు చెందిన వారు ముగ్గురు, జైషే మహ్మద్ గ్రూపుకు చెందిన వారు ఐదుగురు ఉన్నారు. వీరంతా పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఆయా ఉగ్రవాద సంస్థల్లో అత్యంత ఉన్నత స్థాయి వ్యక్తులని, ఆ సంస్థల చీఫ్ ల బంధువులని చెబుతున్నారు.

తాజాగా బయటకు వచ్చిన పేర్లలో... జైషే చీఫ్ మసూద్ అజార్ పెద్ద బావమరిది, బహావల్ పూర్ లోని మర్కజ్ సుభాన్ అల్లా అధిపతి హాఫీజ్ మహ్మద్ జమీల్ కూడా ఉన్నాడు. యువతను తీవ్రవాదం వైపు నడిపించడంలో ఇతడు ప్రసిద్ధి చెందాడు. ఇక లష్కరే అగ్ర కమాండర్ ముదస్సర్ ఖదియాన్ ఖాస్ అంత్యక్రియలో పాక్ సైన్యం గౌరవ వందనం సమర్పించింది.

**ఐదుగురు ఉగ్రవాదుల పేర్లు ఈ విధంగా ఉన్నాయి!:**

1. ముదస్సర్ ఖధియాం ఖాస్ (లస్కరే తోయిబా అగ్ర కమాండర్)
2. హాఫీజ్ మహ్మద్ జమీల్ (జైషే మహ్మద్ మసూద్ అజర్ పెద్ద బావమరిది)
3. మహ్మద్ యూస్ అజార్ (ఐసీ-814 హైజాక్ కేసులో వాంటెడ్.. జైషే మహ్మద్ అజర్ మరో బావమరిది)
4. ఖలీద్ అలియాస్ అబు అకాసా (లష్కరే తోయిబాకు చెందినవాడు.. జమ్మూకశ్మీర్ లో పలు ఉగ్రదాడుల్లో పాల్గొన్నాడు)
5. మహ్మద్ హసన్ ఖాన్ (జైషే మహ్మద్ కు చెందిన ఉగ్రవాది)

# బీజేపీ డర్టీ పాలిటిక్స్ చేస్తోంది.. ప్రకాశ్ రాజ్ సంచలన ఆరోపణలు!




**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయాల్లోకి సినీ నటుల రాక కొత్తేమీ కాదు. అయితే, తమదైన శైలిలో రాజకీయ విమర్శలు చేస్తూ తరచూ వార్తల్లో ఉంటుంటారు నటుడు ప్రకాశ్ రాజ్. తాజాగా, ఆయన బీజేపీ మీద తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన ఉగ్రదాడులను ప్రస్తావిస్తూ మోదీ ప్రభుత్వం చేతలతో సమాధానం చెబుతోందని బీజేపీ విడుదల చేసిన వీడియోను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇది డర్టీయెస్ట్ పాలిటిక్స్ అంటూ బీజేపీ మీద మండిపడ్డారు. ప్రకాశ్ రాజ్ చేసిన ఈ వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

ఇంతకీ ఆయన చేసిన ఆరోపణలు ఏమిటి? ఎందుకంత ఆగ్రహం వ్యక్తం చేశారు? ఈ వార్తలో చూద్దాం.

భారతీయ జనతా పార్టీ (%బీజేపీ%) "డర్టీ పాలిటిక్స్" చేస్తోందని ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన ఉగ్రవాద దాడులను ఉటంకిస్తూ, నరేంద్ర మోదీ ప్రభుత్వం మాటలతో కాకుండా చేతలతో సమాధానం ఇస్తోందని బీజేపీ విడుదల చేసిన వీడియోను

ఆయన తప్పుబట్టారు."ఆర్మీ పోరాడుతోంది... ప్రజలు రక్తమోడుతున్నారు... దేశంలోనే అతిపెద్ద పార్టీ మాత్రం డర్టీ పాలిటిక్స్ చేస్తోంది. మీకు సిగ్గుగా లేదా?" అని ప్రకాశ్ రాజ్ బీజేపీని సూటిగా ప్రశ్నించారు. సైనికులు దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెడుతుంటే, బీజేపీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలకు బీజేపీ నేతలు ఇంకా స్పందించలేదు. అయితే, ఆయన చేసిన ఆరోపణలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి.కొందరు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలను సమర్థిస్తుండగా, మరికొందరు ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ప్రకాశ్ రాజ్ గతంలో కూడా పలు సందర్భాల్లో బీజేపీ విధానాలను విమర్శించారు. ఆయన వ్యాఖ్యలు తరచూ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతుంటాయి. ప్రస్తుతం బీహార్ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొన్న నేపథ్యంలో.. ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎలా స్పందిస్తుందో చూడాలి.

# ఆయుధాలతో కంటే అబద్దాలతో యుద్ధం చేస్తున్న పాక్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఒళ్లంతా కుట్రలు.. కుతంత్రాలు.. భారత్ మీద అనుక్షణం విషం చిమ్మే పాకిస్తాన్ తాజాగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో తన ద్వేషాన్ని మరింత పెంచుకుంటోంది. అధర్మ యుద్ధం చేస్తోంది. ఆయుధాలతో యుద్ధాన్ని వదిలేసిన పాకిస్తాన్.. దానికి మించి అబద్ధాల్ని ప్రచారం చేసే యుద్ధాన్ని చేస్తోంది. ఇప్పుడున్న సోషల్ మీడియా కాలంలో నిజాల కంటే అబద్ధాలు అత్యంత వేగంగా ప్రపంచాన్నిచుట్టి వస్తున్న వేళ..దాన్నే యుద్ధ ఆయుధంగా వాడుతోంది.తాను చెప్పాలనుకున్న అబద్ధాల్ని తనతో పాటు.. తన మిత్రుల సాయాన్ని కోరి.. వారితో లోకం మొత్తానికి తప్పుడు ప్రచారం జరిగేలా ప్లాన్ చేసిందని చెప్పాలి. ఇలా చేస్తున్న ప్రచారాన్ని కాస్త ఆలస్యంగా గుర్తించింది భారత్. ఉద్రిక్తతల వేళ.. పాక్ చేసే తప్పుడు ప్రచారంతో పాటు.. ఆ దేశానికి మద్దతు ఇచ్చే మిత్రదేశాల సాయం తీసుకొని తాను క్రియేట్ చేసిన తప్పుడు ప్రచారాన్ని ప్రపంచం నమ్మేలా చేస్తోంది.భారత అమ్ములపొదిలో అత్యంత శక్తివంతమైన గగనతల రక్షణ వ్యవస్థ ఎస్ 400 ను పాకిస్తాన్ ఒక క్షిపణితో కూల్చేసినట్లుగా జరుగుతున్న ప్రచారం ఈ కోవకు చెందినదే. ఎస్ 400 రాడార్ రేంజ్ దాదాపు 600 కి.మీ.గా చెబుతారు. అలాంటి పవర్ ఫుల్ క్షిపణి రక్షణ వ్యవస్థను పాక్ కు చెందిన జేఎఫ్ 17 వార్ ఫ్లైట్ ఒక క్షిపణితో కూల్చేసినట్లుగా పాక్ కు చెందిన పీటీవీ కథనం రాస్తే.. దాన్ని చైనా ప్రభుత్వ రంగానికి చెందిన షినువా మీడియా సంస్థ ప్రచారంలోకి తీసుకొచ్చింది. ఆ వెంటనే దీన్ని చైనాకు చెందిన దిగ్గజ మీడియా సంస్థ గ్లోబల్ టైమ్స్ అందుకుంటే.. దాని నుంచి పాక్ కు మరో స్నేహితుడైన అజర్ బైజన్ కు చెందిన మరో మీడియా సంస్థ ఆన్ లైన్ లో పెట్టటంతో ఇది కాస్తా వైరల్ గా మారింది. ఇప్పుడు ఈ అసత్య ప్రచారం నిజంలా ప్రచారం సాగుతోంది. దీంతో.. ఈ విష ప్రచారంపై భారత మిలటరీ విభాగం స్పందించింది. హైపర్ సోనిక్ క్షిపణితో ఎఫ్400ను ధ్వంసం చేసినట్లుగా చేస్తున్న ప్రచారం తప్పుగా తేల్చింది.ఇదే కాదు.. ఇలాంటి బోలెడన్ని తప్పుడు ప్రచారాల్ని పాక్ మొదలు పెట్టింది. శనివారం పాక్ కు చెందిన స్ట్రాటజిక్ ఎనలిస్ట్ అని చెప్పుకునే కమర్ చీమా అనే వ్యక్తి గ్లోబల్ డిఫెన్స్ ఇన్ సైట్ అనే హ్యాండిల్ ద్వారా అసత్య ప్రచారాల్ని చేస్తున్నాడు. పాక్ సైబర్ సైన్యం చేసిన దాడిలో భారత పవర్ గ్రిడ్ దాదాపు 70శాతం నిర్వీర్యమైనట్లుగా పేర్కొంటూ ఒక తప్పుడు కథనాన్ని అల్లారు. దీంతో రంగంలోకి దిగిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో.. దీన్ని ఫ్యాక్ట్ చెక్ చేసి.. అదంతా శుద్ధ తప్పుగా స్పష్టం చేసింది.ఇవే కాదు.. భారత్ లో ఆహార ధాన్యాల కొరత ఉందని.. గుజరాత్ పోర్టుపై దాడి.. భారత సైనికులు మరణించినట్లుగా.. జలంధర్ లో డ్రోన్ దాడిలో భారీగా దెబ్బ తిన్నట్లు.. జమ్ముకశ్మీర్ ఎయిర్ బేస్ మీద పాక్ దాడులు జరిపినట్లుగా.. ఇలా ఎంత అవకాశం ఉంటే అంతలా తప్పుడు ప్రచారాలు చేస్తూ.. అబద్ధాల్ని నిజాలుగా ప్రచారం చేసేందుకు పాక్ అండ్ కో ప్రయత్నిస్తోంది. దీనికి పీఐబీ (ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో) ఫ్యాక్ట్ చెక్ తో ఎప్పటికప్పుడు కౌంటర్ ఇస్తూ.. వారి ఫేక్ ప్రచార యుద్ధాన్ని సమర్థంగా ఎదుర్కొంటున్న పరిస్థితి.

# ఆచితూచి దెబ్బ..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం చేసినా చేతికి మట్టి అంటకుండా చేసుకుంటారు. ప్రత్యర్థికి సానుభూతి కంటే తనపై వ్యతిరేకత రాకుండా చూసుకోవడంలో చంద్రబాబును మించిన వారు లేరు. జగన్ తరహాలో దూకుడుగా వ్యవహరించరు. అందుకే జగన్ అరెస్ట్ చేయాలని టీడీపీ సోషల్ మీడియాలో హోరెత్తిపోతున్నప్పటికీ తాను మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తూ కార్యకర్తలకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో తనను యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో వేసిన జగన్ ను క్షమించి చంద్రబాబు వదిలేస్తారని అనుకోవడం కూడా అవివేకమే అవుతుందిఅయితే రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేసినా, ఏ కేసు నమోదు చేసినా అది జగన్ కు ప్లస్ గా మారి వచ్చే ఎన్నికల్లో తమకు నష్టం చేకూరుస్తుందని నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే రాష్ట్ర పరిధిలో కాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నట్లే కనపడుతుంది. జగన్ కు ప్రధానంగా మద్యం కుంభకోణం మెడకు చుట్టుకునేలా ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. ఈ టీం మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారులను ఇప్పటికే అరెస్ట్ చేసింది. రాజ్ కసిరెడ్డితో పాటు చాణక్య, దిలీప్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అయితే తాజాగా ఈ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఎంటర్ కావడమే ఇప్పుడు ట్విస్ట్కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడీ మద్యం కుంభకోణానికి సంబంధించిన వివరాలను అందించాలని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ను కోరినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలు చేతులు మారాయని, మనీలాండరింగ్ కూడా పెద్దయెత్తున జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ విచారణకు సిద్ధమయింది. అంటే ఒక రకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి జగన్ కు స్పష్టమైన సంకేతాలు అందినట్లే అనుకోవాలి. మనీలాండ్ రింగ్ చట్టకింద ఈకేసును టేకప్ చేసిన ఈడీ కేసు నమోదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈడీ ఊరికే వచ్చి విచారణ చేస్తుందని అనుకోవడానికి వీలులేదు. దీని వెనక చంద్రబాబు నాయుడు ఉన్నారని వైసీపీ నేతలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్నారు.

# 'సౌత్ కాండిడేట్లు వద్దు'..సొంత గడ్డపై వివక్ష.. ముంబై సంస్థ దుర్బుద్ధికి నిదర్శనం!




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశం కోసం సైనికులు సరిహద్దుల్లో ప్రాణాలొడ్డి పోరాడుతుంటే.. సొంత గడ్డపై ప్రాంతీయ విద్వేషాలు మొదలయ్యాయి. ముంబైకి చెందిన ఒక సంస్థ ఉద్యోగ ప్రకటనలో చేసిన పని తీవ్ర దుమారం రేపుతోంది. 'సౌత్ కాండిడేట్లు వద్దు' అంటూ బహిరంగంగా చెప్పడానికి ఆ సంస్థకు ఎంత ధైర్యం? కేవలం పురుష టెక్కీల కోసమే ఈ ఉద్యోగం అంటూ చేసిన ప్రకటన ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆగ్రహానికి కారణమైంది. ఇంతకీ ఆ సంస్థ ఏం చేసిందో వివరంగా తెలుసుకుందాం. ముంబైకి చెందిన ఒక సంస్థ విఖ్రోలి ప్రాంతంలోని టెక్నికల్ ఉద్యోగం కోసం ప్రకటన రిలీజ్ చేసింది. అందులో దరఖాస్తుదారులు రెండు మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, వెంటనే విధుల్లో చేరడానికి సిద్ధంగా ఉండాలని, తప్పనిసరిగా ఆఫీసులో పనిచేయాలని పేర్కొంది. సెలక్షన్ ప్రాసెస్ లో వర్చువల్ ఇంటర్వ్యూ తర్వాత పర్సనల్ ఇంటర్వ్యూ కూడా ఉంటుందని కూడా తెలిపింది. డేటాబేస్ నిర్వహణ, బ్యాకప్ రికవరీ, విపత్తు నిర్వహణ వ్యూహాలు వంటి నిర్దిష్ట నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులను ఆ సంస్థ కోరుతోంది. అయితే, అందరినీ ఆగ్రహానికి గురిచేసిన విషయం ఏమిటంటే.. ప్రాంతం ఆధారంగా చూపిన వివక్ష.. మన భారతీయ సైన్యం సరిహద్దుల్లో శత్రువులతో పోరాడుతుంటే, సొంత దేశంలోనే ఉత్తర, దక్షిణ ప్రాంతాల పేరుతో వివక్ష చూపడం అత్యంత బాధాకరం. ఈ ఉద్యోగ ప్రకటన స్క్రీన్ షాట్లు, ఒక అభ్యర్థి తీవ్రమైన స్పందన వెంటనే ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి. దక్షిణ భారతీయులు ఇతరులను మరింత ఆదరిస్తారని, అవమానం ఎదురైనా మర్యాదగా ఉంటారని ఆ అభ్యర్థి సంస్థ ప్రాంతీయ దురభిమానాన్ని తీవ్రంగా విమర్శించాడు. ఈ పరిస్థితి ఆఫీసుల్లో వివక్ష, నియామకాల్లో ప్రాంతీయ దురభిమానం గురించిన చర్చను మళ్లీ తెర మీదకు తెచ్చింది.

# లోన్ డబ్బులు 11 రోజులు.. ఆయుధ నిల్వలు 12 రోజులు!




**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూటివ్ బోర్డు.. పాకిస్థాన్ కు గుడ్ న్యూస్ చెప్పిన సంగతి తెలిసిందే. దీనిపై జమ్మూకశ్మీర్ సహా పలువురు భారతీయులు మండి పడుతున్నారు. ఈ సమయంలో ఐఎంఎఫ్ బోర్డు పాకిస్థాన్ కు చెందిన రెండు ఆర్థిక నిర్ణయాలను ఆమోదించింది. ఫలితంగా.. సుమారు 2.4 బిలియన్ డాలర్లు పంపిణీ చేసింది. అవును.. పాకిస్థాన్ కు ఆర్థిక సంస్కరణ, క్లైమేట్ రెసిస్టెన్స్ కార్యక్రమాల కింద సుమారు 2.4 బిలియన్ డాలర్లను పంపిణీ చేసింది ఐఎంఎఫ్! మే9న జరిగిన ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశం తర్వాత.. ఎక్స్ టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ ద్వారా మద్దతు ఇవ్వడానికి పాకిస్థాన్ ఆర్థిక సంస్కరణ యొక్క మొదటి సమీక్షను పూర్తిచేసినట్లు ఐఎంఎఫ్ తెలిపింది దీని ద్వారానే ఆ దేశానికి సుమారు ఒక బిలియన్ డాలర్ల తక్షణ చెల్లింపు సాధ్యమవుతుందని వెల్లడించింది. ఇక రెసిలెన్స్ అండ్ సస్టైనబిలిటీ ఫెసిలిటీ కింద ఒక ఏర్పాటు కోసం పాకిస్థాన్ చేసిన అభ్యర్థనను ఆమోదించిన ఐఎంఎఫ్ బోర్డు.. దీని ద్వారా %వి%1.4 డాలర్లు ఇస్తుంది. ఇలా మొత్తం సుమారు 2.4 బిలియన్ డాలర్లు పాకిస్థాన్ కు చేరుకుంటాయని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే ఆన్ లైన్ వేదికగా సెటైర్లు మొదలయ్యాయి. ఈ సందర్భంగా పాక్ ఖర్చులు.. ఈ అప్పుల లెక్కలు వివరిస్తున్నారు. ఇందులో భాగంగా... పాక్ వారానికి చేసే ఖర్చు 1.35 బిలియన్ డాలర్లు అయితే... ఐఎంఎఫ్ ఇచ్చిన అప్పు 2.4 బిలియన్ డాలర్లు అని చెబుతున్నారు. అంటే... తాజా లోన్ పాకిస్థాన్ కు 11 రోజులకు సరిపోతుందని నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. మరోపక్క... ప్రస్తుతం పాకిస్థాన్ వద్ద ఉన్న మందుగుండు, యుద్ధానికి సరిపోయే నిల్వలు కేవలం 12 రోజులకు మాత్రమే సరిపోతాయనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. దీంతో.. రెండు వారాల్లోపు అన్ని రకాలుగానూ పాక్ చతికిలపడిపోవడం ఖాయమని అంటున్నారు!

# 'సైరన్ల' విషయంలో మీడియా ఛానెళ్లకు కేంద్రం కీలక అడ్వైజరీ!



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం భారత్ %-% పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో కేంద్రం పలు సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేస్తుంది. ఇందులో భాగంగా... జాతీయ భద్రత దృష్ట్యా పాకిస్థాన్ కు చెందిన అన్ని సినిమాలు, పాటలు, వెబ్ సిరీస్ లు, పాడ్ కాస్ట్ లను తక్షణమే తొలగించాల్సి ఉంటుందని ఐ%ఉ%బీ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న నేపథ్యంలో.. పాక్ నుంచి వచ్చే అన్ని కంటెంట్ లను నిలిపివేయాలని, ఇప్పటికే ఉన్నవాటిని తొలగించాలని ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్, స్ట్రీమర్ లను ఆదేశించింది. ఇదే సమయంలో సోషల్ మీడియా పోస్టుల విషయలోనూ అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. ఈ నేపథ్యంలో తాజాగా న్యూస్ ఛానల్స్ కు అడ్వైజరీ జారీ చేసింది.అవును... భారత్-పాక్ ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న వేళ పౌరులను అప్రమత్తం చేయడానికి వినియోగించే సైరన్ లను వార్తా కార్యక్రమాల్లో ఉపయోగించొద్దని మీడియా ఛానెళ్లకు కేంద్రం సూచించింది. కేవలం మాక్ డ్రిల్ ల సమయంలో పౌరులకు అవగాహన కోసమే వినియోగించాలని పేర్కొంటూ అడ్వైజరీ జారీ చేసింది.ఇలా అస్తమానం ఈ శబ్ధాలు వినిపిస్తే ప్రజల్లో గందరగోళానికి దారితీస్తాయని.. నిజంగా అత్యవసర సమయాల్లో వీటిని వినియోగించినప్పుడు పౌరులు వీటిని తేలికగా తీసుకునే ప్రమాదం ఉందని ప్రభుత్వం పేర్కొంది. దీనికి సంబంధించి కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఫైర్ సర్వీస్, సివిల్ డిఫెన్స్ అండ్ హోంగార్డ్స్ విభాగాలు అడ్వైజరీ జారీ చేశాయి.

## కింగ్ మనసు మార్చుకుంటాడా..? కోహ్లీని రిక్వెస్ట్ చేస్తున్న బీసీసీఐ.. ఆ రోజే రిటైర్మెంట్‌పై తుది నిర్ణయం



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడనే నిర్ణయం సంచలనంగా మారింది. వస్తున్న రిపోర్ట్స్ ప్రకారం కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు గుడ్ బై చెప్పాలనే తన ఆలోచనని బీసీసీఐకి తెలియజేసాడట. టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ కావాలనే తన ఉద్దేశ్యాన్ని తెలియజేసిన కోహ్లీ.. ఇకపై 2027 వన్డే వరల్డ్ కప్ పై దృష్టి పెట్టాలనుకున్నట్టు సమాచారం. ఈ విషయంపై కోహ్లీ ఇప్పటివరకు ఎలాంటియూ అధికారిక ప్రకటన చేయకపోయినా ఫ్యాన్స్ మాత్రమే ఆందోళనకు గురవుతున్నారు. వస్తున్న సమాచార ప్రకారం కోహ్లీని వదులుకోవడానికి బీసీసీఐ ఇష్టపడట్లేదు. కోహ్లీ అనుభవం జట్టుకు ఉపయోగపడాలని.. అతడు మరి కొన్నేళ్ల పాటు టెస్ట్ ఫార్మాట్ లో కొనసాగాలని రిక్వెస్ట్ చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. కోహ్లీ తన మనసు మార్చుకుంటాడని బీసీసీఐ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. "కోహ్లీ ఇప్పటికీ చాలా ఫిట్‌గా ఉన్నాడు. అతనిలో పరుగులు చేయాలనే తపన ఇంకా అలాగే ఉంది. డ్రెస్సింగ్ రూమ్‌లో అతని ఉనికి మొత్తం జట్టును ఉత్సాహపరుస్తుంది" అని ఒక బీసీసీఐ అధికారి అన్నట్టు సమాచారం. తుది నిర్ణయం తీసుకునే ముందు అతను కొంత సమయం తీసుకోవాల్సిందిగా సూచించామని బీసీసీఐ అధికారి తెలిపినట్టు రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఇంగ్లాండ్ తో జూన్ 20 నుంచి 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ప్రారంభమవుతుంది. ఈ సిరీస్ కు ముందే రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించి షాక్ కు గురి చేశాడు. మే 23 న సెలక్షన్ కమిటీ ఇంగ్లాండ్ కు వెళ్లబోయే భారత టెస్ట్ జట్టును ప్రకటించనుంది. రానున్న 10 రోజుల్లో కోహ్లీ టెస్ట్ క్రికెట్ పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ఇంగ్లాండ్ పర్యటనకు ముందే కోహ్లీ కూడా రిటైర్ అయితే.. భారత టెస్ట్ జట్టుకు బ్యాటింగ్ విభాగంలో అంత సీనియర్లు లేకపోవడం భారత్ కు పెద్ద సవాల్. అప్పుడు యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్ వంటి ఆటగాళ్లపై టీమిండియా ఆధారపడి ఉండాల్సి వస్తుంది.

టెస్ట్ కెరీర్ లో విరాట్ కోహ్లీ గత రెండేళ్లుగా ఘోరంగా విఫలమవుతున్నాడు. ముఖ్యంగా స్వదేశంలో స్పిన్ ధాటికి కుదేలవుతున్నాడు. చివరి రెండేళ్లలో కోహ్లీ యావరేజ్ 30 కంటే తక్కువగా ఉండడం ఆందోళన కలిగించే విషయం. పేలవ ఫామ్ తో తన టెస్ట్ యావరేజ్ 54 నుంచి 47 కి పడిపోయింది. ఫామ్ లేని కారణంగా కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు 123 టెస్టుల్లో 210 ఇన్నింగ్స్ లు ఆడిన కోహ్లీ.. 46.85 యావరేజ్ తో 9230 పరుగులు చేశాడు. వీటిలో 30 సెంచరీలతో పాటు 51 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## ఆ ఒక్క ఘనత అందుకుంటేనే లెజెండ్: టెస్ట్ రిటైర్మెంట్ ప్రకటిస్తే కోహ్లీ దిగ్గజానికి అర్హుడు కాదా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ ప్రస్తానం వస్తే విరాట్ కోహ్లీ ముందు వరుసలో ఉంటాడు. అతను క్రికెట్ లో సాధించిన ఘనతలే అందుకు నిదర్శనం. ఫార్మాట్ ఏదైనా నిలకడగా రాణించడం కోహ్లీ ప్రత్యేకత. ఫార్మాట్ కు తగ్గట్టు తన టేక్నిక్ మార్చుకుంటూ పరుగుల వరద పారించడం కోహ్లీకి వెన్నతో పెట్టిన విద్య. వన్డే, టీ20 ఫార్మాట్ లో లెక్కకలేనన్ని రికార్డులు తన ఖాతాలో వేసుకున్న విరాట్.. టెస్ట్ క్రికెట్ లో కాస్త వెనక పడ్డట్టే కనిపిస్తోంది. వైట్ బాల్ క్రికెట్ లో కోహ్లీ దిగ్గజ హోదా పొందిన టెస్ట్ క్రికెట్ లో మాత్రమే ఇంకా ఆ స్థాయికి చేరుకోలేదని తెలుస్తోంది.

విరాట్ టెస్టుల్లో ఇంకా 10000 పరుగులు చేయకపోవడమే దానికి కారణం. టెస్ట్ ఫార్మాట్ లో ఇప్పటివరకు 123 టెస్టుల్లో 210 ఇన్నింగ్స్ లు ఆడిన కోహ్లీ.. 46.85 యావరేజ్ తో 9230 పరుగులు చేశాడు. వీటిలో 30 సెంచరీలతో పాటు 51 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కింగ్ మరో 770 పరుగులు చేస్తే టెస్ట్ క్రికెట్ లో 10 వేల పరుగుల క్లబ్ లోకి చేరతాడు. కానీ ప్రస్తుతం కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాలనుకున్నటుగా బీసీసీఐకి చెప్పినట్టు సమాచారం. అదే జరిగితే టెస్టుల్లో 10 వేల పరుగుల అరుదైన ఘనతను కోల్పోతాడు. అప్పుడు కోహ్లీని కొంతమంది హేటర్స్ లెజెండ్ కాదని విమర్శలు చేసినా ఆశ్చర్యం లేదు. 2017 వరకు కోహ్లీ టెస్ట్ కెరీర్ టాప్ లో ఉంది. దాదాపు 55 యావరేజ్ తో టెస్ట్ క్రికెట్ చరిత్రలో వన్ ఆఫ్ ది బెస్ట్ బ్యాటర్ గా పేరు తెచ్చుకున్నాడు. అయితే 2020 తర్వాత టెస్ట్ క్రికెట్ లో కోహ్లీ ఆట మందగించింది. ఒకటి రెండు అడపా దడపా ఇన్నింగ్స్ లు మినహాయిస్తే కోహ్లీ స్థాయి ఇన్నింగ్స్ ల కోసం ఫ్యాన్స్ చాలా కాలమే ఎదురు చూశారు. ఒక మంచి ఇన్నింగ్స్ ఆడిన తర్వాత అతని నుంచి మరో గొప్ప ఇన్నింగ్స్ రావడానికి చాలా సమయం పడుతుంది. అలవోకగా సెంచరీ బాదే కోహ్లీ.. హాఫ్ సెంచరీ చేయడానికి ఇబ్బందిపడుతున్నాడు. విరాట్ తన టెస్ట్ క్రికెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని ఇంగ్లాండ్ సిరీస్ లో ఆడాలని బీసీసీఐతో పాటు యావత్ దేశం కోరుకుంటుంది. ఇంగ్లాండ్ తో జూన్ 20 నుంచి టీమిండియా 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో తలపడనుంది. ఈ మెగా సిరీస్ కు ముందు కోహ్లీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో చూడాలి.

## ఐపీఎల్ సస్పెన్షన్ కారణంగా బీసీసీఐకి భారీ నష్టం.. ఒక్క మ్యాచ్‌కు ఏకంగా రూ. 125 కోట్లా..




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ మధ్యలో నిలిపివేయడం భారత క్రికెట్ నియంత్రణ మండలికి పెద్ద నష్టంగా మారనుంది. ప్రస్తుతానికి వారం రోజులు ఈ మెగా లీగ్ ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. సస్పెన్షన్ మధ్య ప్రధాన వాటాదారులు, ఫ్రాంచైజ్ యజమానులు, ఆటగాళ్ళు మాత్రమే కాకుండా.. హోస్ట్ ప్రసారకులు, స్పాన్సర్లు, ఇతరులు కూడా భారీ నష్టాన్ని చవిచూస్తారు. రద్దు చేయబడిన ప్రతి మ్యాచ్ వల్ల రూ.100 నుండి రూ. 125 కోట్ల వరకు ఆర్థిక నష్టాలు సంభవిస్తాయని అంచనా వేయబడింది. బీమా క్లెయిమ్‌ల తర్వాత కూడా రూ. 50 నుంచి 60 కోట్ల నష్టం వాటిల్లే అవకాశం ఉంది. పరిస్థితి తీవ్రమై టోర్నమెంట్ యొక్క మిగిలిన భాగాన్ని పూర్తిగా రద్దు చేస్తే.. హోస్ట్ ప్రసారకులు వారు ఊహించిన రూ. 5,500 కోట్ల ప్రకటన ఆదాయంలో దాదాపు మూడో వంతును కోల్పోయే అవకాశం ఉంది. ప్లేఆఫ్ టికెట్ ఆదాయాలు ఐపీఎల్, బీసీసీఐ లకు వెళ్తుండగా మిగిలిన ఏడు హోమ్ లీగ్ మ్యాచ్‌ల నుండి వచ్చే టికెట్ల డబ్బులు ఆతిథ్య ఫ్రాంచైజీలకు కీలకమైన ఆదాయ వనరు. ఉదాహరణకు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వారి హోమ్ గ్రౌండ్ లో ఇంకా రెండు మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఆర్సీబీ మ్యాచ్ లకు హై డిమాండ్ ఉండడంతో ఆ ఫ్రాంచైజీ భారీగా నష్టపోనున్నారు. మార్చి 22 నుంచి ఈ నెల 25 వరకు షెడ్యూల్ చేసిన ఐపీఎల్18వ సీజన్‌లో ఇంకా 16 మ్యాచ్‌లు మిగిలున్నాయి. ఇందులో 12 లీగ్ మ్యాచ్‌లు కాగా.. నాలుగు ప్లేఆఫ్స్ దశవి. గురువారం పంజాబ్ కింగ్స్%-%ఢిల్లీ క్యాపిటల్స్ పోరుమధ్యలోనే నిలిపివేసినా.. ఇరు జట్లకూ పాయింట్లు కేటాయించలేదు. ఈ నేపథ్యంలో ఈ మ్యాచ్‌ను తిరిగి నిర్వహిస్తారా? లేదా ఇరు జట్లకూ చెరో పాయింట కేటాయిస్తారా? అన్నది తేలాల్సి ఉంది.

ఇండియా, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణ నేపథ్యంలో మెగా లీగ్‌ను వారం రోజుల పాటు నిలిపివేస్తున్నట్టు బీసీసీఐ శుక్రవారం(మే 8) ప్రకటించింది. గురువారం ధర్మశాలలో పంజాబ్ కింగ్స్%-%ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ అర్ధంతరంగా నిలిపివేయడంతో మెగా లీగ్ కొనసాగడంపై అనుమానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో 'ఐపీఎల్2025 మిగిలిన మ్యాచ్‌లను తక్షణమే ఒక వారం పాటు నిలిపివేయాలని బీసీసీఐ నిర్ణయించింది' అని బోర్డు సెక్రటరీ దేవజిత్ సైకియా ఒక ప్రకటనలో తెలిపారు.

# సినిమాలు లేవు కానీ అవి మాత్రం ఫుల్లు..!

బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ టాలెంట్ గురించి తెలిసిందే. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి సూపర్ స్టార్ మహేష్ 1 నేనొక్కడినే సినిమాతో సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన కృతి సనన్ అప్పటి నుంచి తన టాలెంట్ చూపిస్తూ వచ్చింది. బాలీవుడ్ లో తనని చూసి హేళన చేసిన వారిని మళ్లీ తన గురించి పొగిడేలా చేసుకుంది అమ్మడు. కృషి, పట్టుదల ఉంది కాబట్టే కృతి సనన్ కెరీర్ అప్ అండ్ డౌన్స్ అన్నిటినీ తట్టుకుంటూ వస్తుంది. ఐతే ఆదిపురుష్ తో పాన్ ఇండియా అటెంప్ట్ చేసినా సరే అది వర్క్ అవుట్ కాలేదు. లాస్ట్ ఇయర్ క్రూ, దూ పట్టి ఇంకా మరో సినిమా చేసింది. ఐతే కృతి సనన్ కెరీర్ ఒకప్పటిలా దూకుడుగా లేదని అర్థమవుతుంది. ప్రస్తుతం అమ్మడు తెర ఇష్క్ మైన్ సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తోనే సినిమాపై ఒక రేంజ్ అంచనాలు పెంచారు. ఐతే సినిమాల విషయాల్లో వెనకపడినా సరే వాణిజ్య ప్రకటనల్లో మాత్రం అమ్మడు దూసుకెళ్తుంది. ముఖ్యంగా ఐపిఎల్ సీజన్ అయ్యే సరికి ఓవర్ ఓవర్ కి మధ్యలో ఏదో ఒక యాడ్ లో కృతి సనన్ కనిపిస్తుంది. ప్రస్తుతం అమ్మడు మోటరోలా తో పాటుగా లెదర్ హ్యాండ్ బ్యాగ్స్ కంపెనీకి బ్రాండింగ్ చేస్తుంది. ఇవి రెండే కాదు మరో బ్రాండ్ కి అంబాసిడర్ గా ఉంటుంది. ఐపీఎల్ సీజన్ లో ఏ భాషలో మ్యాచ్ చూసినా అందరికీ కృతి సనన్ యాడ్ మాత్రం దర్శనమిచ్చింది. కృతి సనన్ కూడా సినిమాల గ్యాప్ లో ఇలా తనకు ఇష్టమైన మోడలింగ్ చేయడాన్ని ఎంజాయ్ చేస్తుంది. కెరీర్ విషయంలో పెద్దగా పట్టింపులు ఏమి లేనట్టు కనిపిస్తున్న కృతి సనన్ తన దాకా వచ్చిన ఏ అవకాశాన్ని వదలకూడదని ఫిక్స్ అయ్యింది. తెలుగులో కెరీర్ మొదట్లోనే 1 నేనొక్కడినే, దోచెయ్ సినిమాలు చేసిన కృతి సనన్ మళ్లీ ఇటు వైపు రావాలన్న ఆలోచన లేదన్నట్టుగా కనిపిస్తుంది. కృతి సనన్ సినిమాలు ఎలా ఉన్నా యాడ్స్ లో ఆమె ఆడియన్స్ ని అలరిస్తుంది. ఐతే యాడ్స్ ఎన్ని చేసినా సినిమాల రేంజ్ సినిమాలే కాబట్టి కృతి సనన్ మళ్లీ తెర మీద మంచి పాత్రల్లో ప్రేక్షకులను అలరించాలని కోరుతున్నారు ఆమె ఫ్యాన్స్.



మృదువైన పింక్ చీరలో మనోహరమైన చిరునవ్వుతో వాణి భోజన్





సోనాక్షి సిన్హా హృదయాలను గెలుచుకున్న టైమ్‌లెస్ రెడ్ శారీ లుక్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com